



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 123 | గురువారం 1 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 123 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 1 THURSDAY January 2026 PAGES : 8 Rs :2-00


## కేసీఆర్-జగన్ పై గోరంట్ల షాకింగ్ కామెంట్స్-పవన్ ను రెచ్చగొడుతున్న వైసీపీ..!



హైదరాబాద్:ఏపీ విభజన జరిగి దశాబ్దం దాటిపోయినా ఇంకా విభజన సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయంటే అందుకు జగన్, కేసీఆరే కారణమని టీడీపీ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. కేసీఆర్ తన కంటే జూనియర్ అని, జగన్ ఓ డిక్టేటర్ అని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు విజనరీ నాయకత్వాన్ని పవన్ కళ్యాణ్ అర్థం చేసుకుంటుంటే, వైసీపీ మాత్రం ఆయన్ను సినీ ఇండస్ట్రీలో పెద్దల ద్వారా ఆయన్ను రెచ్చగొట్టాలని చూస్తోందన్నారు. అలాగే రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కూటమి సర్కార్ కొనసాగుతుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి జరగలేదని, సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యోగాలు, పరిశ్రమల విషయంలో ప్రజల్ని పూర్తిగా నిరాశపర్చారని గోరంట్ల బుచ్చయ్య ఆరోపించారు. కానీ ఇప్పుడు జగన్ ఓ నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దిగువరాష్ట్రంగా గోదావరిపై బనకచర్ల ప్రాజెక్టును నిర్మించుకుంటే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టులపై కేసీఆర్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.కేసీఆర్, జగన్ ఇద్దరూ గతంలో విభజన సమస్యలు పరిష్కారం కాకుండా అడ్డుకున్నారని, తాను తెలుగు వర్శిటీ సమస్యకు పరిష్కారం చూపించానని గోరంట్ల గుర్తుచేసుకున్నారు. విభజన సమస్యలకు ముగింపు పలకాలంటే చిత్తశుద్ధి అవసరం అన్నారు. గత వైసీపీ హయాంలో కొడాలి నాని, వల్లభనేని వంశీ వంటి నేతలకు నోరు అదుపులో పెట్టుకోవాలని గతంలోనే తాను చెప్పానని, కానీ వినకపోవడం వల్లే వాటి పరిణామాల్ని ఇప్పుడు అనుభవిస్తున్నారన్నారు. తాను మాత్రం రాష్ట్ర ప్రయోజనాల కోసం నిక్కచ్చిగా మాట్లాడుతూనే ఉంటానన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



పాఠకులకు, ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు,
అధికారులకు,
నాయకులకు, పాత్రికేయ
మిత్రులకు నూతన సంవత్సర
శుభాకాంక్షలు

**రాయల్ జర్నలిజం ఎడిటర్**

## లోకేశ్ మార్క్: విద్య, ఐటీ, నైపుణ్యంలో ఏపీ దూకుడు

- రికార్డు సమయంలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ పూర్తి
- అమరావతిలో క్వాంటం వ్యాలీ, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు అడుగులు
- రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్న ఐటీ శాఖ
- 4 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, 1.45 లక్షల మందికి ఉద్యోగాలు
- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు.. కేంద్రం ప్రశంసలు
- అంతర్జాతీయంగా ఏపీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో ఈ మూడు కీలక శాఖల్లో అమలు చేస్తున్న సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయి. ఒకవైపు విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూనే, మరోవైపు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రాష్ట్ర విద్యావ్యవస్థను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మంత్రి లోకేశ్ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఐదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ, కేవలం 150 రోజుల రికార్డు సమయంలో 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తిచేశారు. పైరవీలకు తావులేకుండా 'టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్' ద్వారా పారదర్శకంగా బదిలీలు చేపట్టారు. విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు 'నో బ్యాగ్ డే', క్రీడలు, జీవన నైపుణ్యాలపై దృష్టి సారించారు. ఉపాధ్యాయులపై భారం మోపిన 45 యాప్‌లను తొలగించి, ఒకే యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న 'లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్' (ఒఇంఖ) వంటి కార్యక్రమాలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సైతం ప్రశంసలు కురిపించారు. వీటితో పాటు, రాజకీయాలకు అతీతంగా విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' పేరుతో విద్యా కిట్లను అందించారు.ఐటీ, ఎలక్ట్రానిక్స్‌లో భారీ పెట్టుబడులు ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. అమరావతిలో 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుకు శ్రీకారం చుట్టగా, దీని కోసం క్వాంటం కంప్యూటింగ్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. టీసీఎస్, కాగ్నిజెంట్, డైకిన్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. ముఖ్యంగా, రూ.87,520 కోట్ల భారీ పెట్టుబడితో రైడెన్ ఇన్ఫోటెక్ (గూగుల్) డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఏడాది జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఏకంగా రూ.1.22 లక్షల కోట్ల విలువైన 52 అవగాహన ఒప్పందాలు (ఓనీజ) కుదిరాయి. దీని ద్వారా 2.32 లక్షల మందికి ఉపాధి లభించనుందని అంచనా.నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన విద్యా, ఐటీ రంగాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దేందుకు నైపుణ్యాభివృద్ధి శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ ఏడాది 4.10 లక్షల మంది యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వగా, వారిలో 1.45 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,483 జాబ్ మేళాలు నిర్వహించి 99,665 ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా జర్మనీ, జపాన్ వంటి దేశాలకు నర్సులు, ఇంజనీర్లను పంపే కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయి. ఐటీఐలు, పాలిటెక్నిక్‌లను ఆధునీకరించి పరిశ్రమలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. అభ్యర్థుల నుంచి ఉపాధి కల్పన వరకు అన్ని సేవలను ఒకేచోట అందించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఏఐ-ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది.

## భారత్, పాకిస్థాన్ మధ్య ఘర్షణలపై చైనా వ్యాఖ్యలు.. స్పందించిన కాంగ్రెస్

**భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నివారణకు తామే మధ్యవర్తిత్వం వహించామన్న చైనా**

**చైనా ప్రకటనను ఖండించిన భారత ప్రభుత్వ వర్గాలు**

**నిన్న ట్రంప్, నేడు చైనా అదే ప్రకటన చేస్తున్నప్పటికీ మోదీ మాట్లాడటం లేదని విమర్శ**



హైదరాబాద్: భారత్-పాకిస్థాన్ మధ్య ఘర్షణల పరిష్కారానికి తామే మధ్యవర్తిత్వం వహించామని ఇదివరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనగా, ఇప్పుడు చైనా సైతం అదే తరహా ప్రకటనలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. ఈ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు స్పందించడం లేదని ఆ పార్టీ ప్రశ్నించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్ 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నివారణకు తామే మధ్యవర్తిత్వం నెరిపినట్లు చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆయన వ్యాఖ్యలను భారత ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. ఈ నేపథ్యంలో జైరామ్ రమేశ్ స్పందిస్తూ ఈ విమర్శలు చేశారు.భారత్, పాకిస్థాన్ మధ్య ఘర్షణలను తానే ఆపానంటూ డొనాల్డ్ ట్రంప్ పలు అంతర్జాతీయ వేదికలపై ప్రకటించారని, దాదాపు 65 సార్లు ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం మౌనం వీడలేదని ఆయన విమర్శించారు. ఇప్పుడు చైనా విదేశాంగ మంత్రి కూడా అదే ప్రకటన చేయడం అనేక సందేహాలకు తావిస్తోందని ఆయన అన్నారు.

## స్కిల్స్ యూనివర్సిటీలో వెయ్యి మందికి చేరిన శిక్షణ పొందిన విద్యార్థులు



హైదరాబాద్: హైదరాబాద్‌లోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన విద్యార్థుల సంఖ్య వెయ్యికి చేరుకుంది. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యాన్ని అందించే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి గత ఏడాది ఆగస్టు 1న శంకుస్థాపన చేశారు. ఈ యూనివర్సిటీని పీపీపీ విధానంలో నిర్వహిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛాన్సలర్‌గా, విశ్రాంత ఐఏఎస్ అధికారి సుబ్బారావు వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీని పర్యవేక్షిస్తోంది. పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డుకు ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో తాత్కాలిక క్యాంపస్ నిర్వహిస్తున్నారు. లాజిస్టిక్స్, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, ఫార్మా, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో స్వల్పకాలిక, సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. మైక్రోసాఫ్ట్, రెడ్డీస్ ల్యాబ్స్, ఏఐజీ, అపోలో ఆసుపత్రులు, జీఎంఆర్ కార్గో వంటి సంస్థలు యూనివర్సిటీలో భాగస్వామ్యమయ్యాయి.

## ఈరోజు ఫెయిల్ అవండి!: ఇదే నూతన సంవత్సర చివరి సందేశం అంటూ సజ్జనార్ ఆసక్తికర ట్వీట్



హైదరాబాద్:నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా ఒక ట్వీట్ చేశారు. "నూతన సంవత్సర వేడుకలకు ఇది నా చివరి సందేశం" అంటూ ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈరోజు ఫెయిల్ కావడానికి ప్రయత్నించండని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ మీరు పాస్ అయితే చంచల్‌గూడ జైలుకు పంపించబడతారని, అక్కడ ఉచిత భోజనం ఉంటుందని ఆయన వ్యంగ్యంగా అన్నారు.విద్యా పరీక్షలలో 35 మార్కులు వస్తే ఉత్తీర్ణులైనట్లేనని, కానీ డ్రంక్ అండ్ డ్రైవ్ మీటర్‌లో 35 (బీఏసీ) దాటితే మాత్రం అనర్హులవుతారని ఆయన పేర్కొన్నారు. పరీక్షలలో ఫెయిలైతే ఏడాది మాత్రమే నష్టపోతామని, కానీ రోడ్డు మీద తేడా కొడితే జీవితం ఆగమవుతుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు. అందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.మన రోడ్లు రక్తసిక్తం కావడానికి తాము అంగీకరించేది లేదని ఆయన తేల్చి చెప్పారు. యువత బాధ్యత కంటే మద్యం ఎక్కువ అని భావిస్తే, చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన అన్నారు. నూతన సంవత్సర బహుమతిగా ఆసుపత్రి బిల్లులు చెల్లించడం లేదా ఎఫ్ఐఆర్ నమోదు చేయించుకోవడం కాకుండా, సురక్షితంగా ఇంటికి వెళ్లడం మంచిదని ఆయన సూచించారు. తాగి వాహనం నడపడాన్ని హైదరాబాద్ పోలీసులు ఏమాత్రం సహించరని ఆయన స్పష్టం చేశారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన



ఇంకొల్లు ,డిసెంబర్ 31 ( రాయల్ జర్నలిజం) పేదల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమం ఇంకొల్లు మండలం ఇంకొల్లు పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగింది. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో రూ.నాలుగు లక్షలతో దాతలు నిర్మించిన నూతన వేదికను కలెక్టర్ వినోద్ కుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. పేదలు, నిరుపేదలను సంరక్షించడానికే పింఛన్ పథకాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు విస్మరించరాదని సూచించారు. పింఛన్ పంపిణీ సమయంలోనైనా తల్లిదండ్రులను పరామర్శించాలన్నారు. నూతన సంవత్సరంలో జిల్లాలలో మార్పులు వచ్చాయన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలకు చేరడం, అద్దంకి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. బ్లాక్ బార్లీ పొగాకును ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కొనుగోలు చేసిందన్నారు. మిగిలిపోయిన మరికొంత పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. గడిచిన నష్టాలను చూసిన రైతులు ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్నకు మంచి గిట్టుబాటు ధరలు ఉన్నాయన్నారు. పత్తి రైతుల సమస్యను పరిష్కరించి గుంటూరులోని పత్తి కొనుగోలు కేంద్రంలో కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నామ న్నారు. బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేయరాదని, ప్రభుత్వం ప్రకటించిన తదుపరి సాగు చేసుకోవాలన్నారు. ఆర్ ఎస్ కేలు, రైతు సహకార సంఘాల వద్ద యూరియా అందుబాటులో ఉందన్నారు. ఏ మండలంలో రైతులకు భూములు ఉంటే ఆ మండలాల్లోనే యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. మార్టూరు మండలంలో ఎం.ఎస్.ఎమ్.ఈ. పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంకొల్లు మండలంలో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రతి నెలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్థంగా అమలు చేస్తున్నారని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. కూటమి పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. జనవరి ఒకటో తేదీన ప్రజలంతా వేడుకల్లో ఉంటారనే ఉద్దేశంతో ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఆటోనగర్, ఫెసిలిటేట్ సెంటర్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఏటా ఎత్తిపోతల పథకం కింద తాగునీటి అవసరాల కొరకు పంచాయితీ నుంచి రూ.ఎనిమిది లక్షల నిధులను ఖర్చు చేస్తున్నారని వివరించారు. శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, పర్చూరు ఇంకొల్లు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు. బ్లాక్




బర్లీ పొగాకు మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసిందని, ఇలాంటి పరిస్థితి మరోసారి రాకుండా చూడాలన్నారు. ఈ విషయాన్ని గుర్తించి రైతులు వాణిజ్య పంటలు వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, మండల ప్రత్యేక అధికారి శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి




బాపట్ల,డిసెంబర్ 31 ( రాయల్ జర్నలిజం)బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలమేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు సూచనలమేరకు బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోని వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రజలు న్యూయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బందులు కలగకుండా 2025 ముగింపు పలికి 2026 స్వాగతం పలకాలని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు మద్యం సేవించి వాహనాలు నడిపిన సైలెన్సర్లతో ధ్వని శబ్దాలు చేసిన కఠిన చర్యలు తప్పవు,సౌండ్ బాక్సులతో శబ్దాలు చేయరాదు,యువత మద్యం మత్తులో గోవవలు, అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదని,యువకులు అర్ధరాత్రిలో త్రిబుల్ రైడింగ్ చేసిన రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న చర్యలు తప్పవు అన్నారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదని ,అతివేగం రాష్ డ్రైవింగ్ చేయరాదని,మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించరాదన్నారని సీఐ రాంబాబు తెలిపారు.

# పింఛన్ దారులకు ముందుగానే పండుగ

- కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు
- పింఛన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే..
- పింఛన్లు పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు, డిసెంబర్ 31( రాయల్ జర్నలిజం) పింఛన్ దారులకు ఒక రోజు ముందుగానే పండుగ వచ్చిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆలీనగర్ లో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ పింఛన్ దారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ దారులకు మంచి రోజులు వచ్చాయని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్లు పెంచారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారిగా వెయ్యి రూపాయలు పింఛన్లు పెంచిన ఘనత తమకే దక్కుతుందని చెప్పారు. దీంతోపాటు వ్యాధిగ్రస్తులు, వికలాంగులకు సైతం పింఛన్లు పెంచామన్నారు. గతంలోనూ రూ.200 నుంచి 2 వేల రూపాయలకు పింఛన్ పెంచిందీ తెలుగుదేశం పార్టీనేనని గుర్తు చేశారు. ఈ రోజున రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తున్నామని, సంక్షేమాన్ని ఇంటి వద్దకే తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షలకుపైగా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేవలం పింఛన్ దారులకు మేలు చేయడమే కాకుండా రాష్ట్రంలో యువత భవితకు బంగారు బాటలు వేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

### బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల,డిసెంబర్ 31( రాయల్ జర్నలిజం)బాపట్ల పట్టణంలో ని ఇస్లాంపేట మూడు రోడ్ల సెంటర్ వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బుధవారం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందు 31వ తేదీ న పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల లోపు అధికార యంత్రంగంతో కలిసి గ్రామాలలో పట్టణాలలో వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లు అధికార యంత్రాంగం తో కలిసి పంపిణీ చేస్తున్నారని, పేద, నిరుపేదలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, సమాజంలో నిరాదరణకు గురైన నిరుపేదలకు భరోసా కల్పించడం అభినందనీయమన్నారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం ప్రతి నెల పింఛన్ అందిస్తుందన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నెల ప్రారంభం రోజు నే పింఛన్ పంపిణీ చేస్తుందన్నారు. లబ్ధిదారులు పింఛన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల టౌన్ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ కుమార్ బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, కారుమూరి ఆంజనేష్ ,బీమా కోటేశ్వరరావు, వార్డు ప్రెసిడెంట్లు మరియు తెలుగుదేశం,జనసేన,బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ ప్రతి ఒక్కరికి అందాలి వారి మోముల్లో చిరునవ్వులు చూడాలి

### బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి



బాపట్ల, డిసెంబర్ 31 ( రాయల్ జర్నలిజం) పెన్షన్ ప్రతి ఒక్కరికి అందించి వారి మోముల్లో చిరునవ్వులు చూడాలని పురపాలక సంఘం సిబ్బంది కి మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం. బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశాలను అనుసరించి బాపట్ల పురపాలక సంఘ పరిధిలో 10 వ వార్డు ఆచంట రంగనాయకుల నగర్ నందు పురపాలక సిబ్బంది తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయంత్రం సమయానికి పూర్తిగా పెన్షన్లు పంపిణీ చేయాలని ఎవరైతే పెన్షన్ తీసుకునే వారున్నారు వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటికే ఆయా వార్డులలో సచివాలయ సిబ్బంది పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు. సిబ్బందితో పాటు మున్సిపల్ కమిషనర్ కూడా వార్డుల లో పెన్షన్ దారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. పెన్షన్ పంపిణీలో వేలిముద్రలు తీసుకునే సమయంలో ఏదైనా సర్వర్ సమస్య వస్తే పెన్షన్ దారులకు వివరించి సమాధానం చెప్పాలని, చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా నూరు శాతం పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు..కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డు ప్రెసిడెంట్ జిట్టా శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు దేగల వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అందెల మల్లేశ్వరరావు,(మల్లి) కావటి బాజీ సత్యేంద్ర, గెల్లి దిలీప్ కుమార్, కోళ్లపూడి సీతారామాంజనేయ ప్రసాద్ (బుల్లిబాబు), గరిగంటి సుబ్రహ్మణ్యం, గుగ్గిలం లక్ష్మీనారాయణ, నాళం వేణుగోపాల్, మున్సిపల్ ఆర్ ఐ జబ్బార్, సచివాలయం వెల్ఫేర్ జోష్నా, గనిపిశెట్టి చందశేఖర్ పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సమగ్ర చర్యలు: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు : నెల్లూరు జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా తీసుకుని వ్యవసాయం, రెవెన్యూ, పరిశ్రమలు, గృహ నిర్మాణం తదితర కీలక రంగాల్లో సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జేసి మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయ కుమార్ లతో కలసి ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైమరీ సెక్టార్ విభాగంలో తాను కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు చాలా మార్పులు తీసుకుని వచ్చామని ముఖ్యంగా అగ్రికల్చరల్ విభాగంలో ఛాంపియన్ ఫార్మర్ అనే కాన్సె ప్టను తీసుకురావడం జరిగింది అన్నారు. ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లి రాష్ట్రస్థాయిలో అమలు చేసే విధంగా జరిగిందన్నారు. వ్యవసాయ శాఖలో శాస్త్రవేత్తల సలహాలను సూచనలను రైతులు తీసుకునే విధంగా తన చర్యలు తీసుకోవడం జరిగిందని వాట్సాప్ నెంబర్లను కూడా అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. రైతులు ఏ పంటలు వేయాలి, ఏ రకమై పెస్టిసైట్స్ ,ఫర్టిలైజర్లు వాడాలి తదితర అంశాలలో నిపుణత కలిగిన శాస్త్రవేత్తలు సలహాలు అందిస్తారని తదనుగుణంగా రైతులు అధిక దిగుబడులతో పాటు ఆర్థిక లబ్ధి పొందవచ్చు అన్నారు. జిల్లాలో ధాన్య సేకరణ ప్రక్రియ 15 ఫిబ్రవరి-2026 నుంచి మార్చి 31 వరకు ఉంటుందని తదుపరి ఏప్రిల్ -1,2026 నుంచి మే -2026 వరకు ప్రభుత్వం నుండి అనుమతితో ధాన్య సేకరణ జరుగుతుందన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక:**

ప్రజా సమస్యల పరిష్కార వేదికపై ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే రోజు అధిక శాతం రెవెన్యూ విభాగం మరియు భూ సంబంధిత సమస్యలు వస్తూ ఉంటాయని రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారంలో నెల్లూరు జిల్లా ఏడో స్థానంలో ఉందన్నారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే అర్జీలను పరిష్కరింపదగినవి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కొన్ని కొన్ని సమస్యలు చాలా పురాతనమైన కూడా వస్తూ ఉంటాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. వచ్చే నెల నుండి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు**

జిల్లాలోని దగదర్తి వద్ద ఏర్పాటు చేయనున్న గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయనికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తి అయిందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియలో గత కలెక్టర్ ఓ. ఆనంద్ కృషి చాలా ఉందని తదుపరి తాను పదవీ బాధ్యతలు చేపట్టిన నుంచి దానిని ముందుకు తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయము క్యాబినెట్ లో కూడా చర్చించడం జరిగిందన్నారు. భూసేకరణ విషయంలో కొన్ని కోర్టు కేసులు ఉన్నప్పటికీ మరియు ప్రైవేట్ నుంచి ప్రైవేట్ సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి భూసేకరణ ప్రక్రియ చేయడం జరిగిందన్నారు. అది ఒక గొప్ప విజయం అని తెలిపారు.

**ఇండోసోల్ పరిశ్రమ:**

ఇండో సెల్ పరిశ్రమ స్థాపన గురించి మాట్లాడుతూ పరిశ్రమ స్థాపనకు 1200 ఎకరాలు అందజేయడం జరిగిందని భూసేకరణ సమస్యలను

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ఆర్థికంగా బలోపేతం చేస్తాం..... జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం ప్రతినిధి :**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జిల్లాలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరి సహకారంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్లో డిఆర్ ఓ కే చంద్రశేఖర రావుతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించి 2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని ముందస్తుగా ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను విశదీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొన్ని కీలకమైన అంశాల గురించి మీడియా ప్రతినిధులతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమన్నారు. జిల్లా ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రాథమిక రంగమైన వ్యవసాయము, ఉద్యానవనం, ఆక్వా కల్చర్, పాడి పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అన్ని రంగాల్లో జిల్లా డొమెస్టిక్ ఉత్పత్తి (డిడిపి) పెంపొందించుటకు చాలా కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఈసారి ఎక్కువగా పాడి పరిశ్రమ అభివృద్ధి ద్వారా అధిక ఆదాయం పొందే దిశగ ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు.ముఖ్యంగా సెక్స్ సార్టెడ్ సెమెన్ తో కృత్రిమ గర్భధారణచేసి ఆడ పశువులే జన్మించే విధంగా కృషి చేశామన్నారు.ఆ ప్రకారం జిల్లాలో దాదాపు 7500 దాకా ఆడ పశువులు జన్మించేలా చేసి పాల ఉత్పత్తి పెంపుదలకు చర్యలు తీసుకున్నామన్నారుతిఒక్కొక్క ఇంజక్షన్ 300 రూపాయలు కాగా రైతులకు ప్రభుత్వం 150 రూపాయల రాయితీ ఇస్తున్నదని జిల్లాలో ప్రత్యేక చొరవతో విజయ డైరీ సహకారంతో మరో 100 రూపాయలు రాయితీ అందించడంతో కేవలం 50 రూపాయలకే పాడి రైతులకు లభించే అవకాశం కల్పించామన్నారు. జిల్లాలో ఒకేసారి ఆక్వా కల్చర్ సాగు చాలా పెద్ద స్థాయిలో జరుగుతోందన్నారు. జిల్లాలో 60,925 ఎకరాల్లో ఆక్వా జోన్ జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఎక్కడ అంతరం లేకుండా ఆక్వా జోన్ ను మరింత విస్తరిస్తామన్నారు.ప్రభుత్వం చేపట్టిన 10 సూత్రాల్లో భాగంగా ఒకటైన డీప్టెక్ కార్యక్రమాన్ని నందివాడలో డిజిటల్ ట్రేసబులిటీ ప్రయోగాత్మకంగా చేపట్టామన్నారు. రికార్డులు సిద్ధం చేయడము ఉన్నత ప్రమాణాలతో ఉత్పత్తులు ఉండడంతో బ్యాంకు రుణాలు త్వరగా ఇచ్చేందుకు అవకాశం, బీమా సౌకర్యము కలిగిందన్నారు. ఆక్వా కల్చర్ సాగు విజయవంతంగా నడుస్తుందని ఇంకా ఎక్కువగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ( పి ఎం ఎం.ఎస్ వై ) పథకం కింద 867 యూనిట్లను మంజూరు చేశామని వాటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా గత సంవత్సరంతో పోలిస్తే ఎంతో మిన్నగా ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. గత సంవత్సరం 3,66,998 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా ఈ సంవత్సరం దాదాపు అంతకంటే 1.80 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా అంటే 5,42, 609 మెట్రిక్ టన్నులను సేకరించడం జరిగిందన్నారు.మొదటిసారి జిల్లాచరిత్రలో ఎన్నడు లేనివిధంగా ధాన్యాన్ని సేకరించి రైల్వే వేగన్ల ద్వారా రవాణా చేశామన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణలో గిట్టుబాటు ధరలో అత్యధికంగా ఆదాయం లభించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు ప్రోత్సహించాలని ఉద్దేశంతో పాటు తుఫాను తట్టుకునే విధంగా పిఎండిఎస్పై కింద ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టామన్నారు.గత సంవత్సరం 29 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయగా ఈసారి మరింత పెంపొందించి 39,888 ఎకరాల్లో సాగు జరుగుతూ ఉందన్నారు. ద్వారా 4000 మంది రైతులు అదనంగా లబ్ధి పొందారన్నారు.రైతు అదనపు ఆదాయం పొందే విధంగా తొలిసారిగా కొత్తనమునాను ప్రవేశపెట్టామని అందులో ఎల్ ఆకారంలో మట్టి కట్టలు కట్టడం ద్వారా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టామన్నారుఆ ప్రకారం 154 మంది రైతులను ఎల్ బండ్ పద్ధతిలో కూరగాయలు పండ్లు సాగు చేశారన్నారు రానున్న రోజుల్లో మరింత ఎక్కువ మంది రైతులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. ఇందులో ఉపాధి హామీ పథకాన్ని సమ్మిళితం చేస్తున్నామన్నారు.విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి కలిగే విధంగా 106 పాఠశాలల్లో తోటల పెంపక కార్యక్రమం చేపట్టామన్నారు..తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రకృతి వ్యవసాయం పట్ల మొగ్గు చూపే విధంగా కృషి చేస్తున్నామన్నారు.ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త అనే నినాదంతో జీవనోపాదులను పెద్ద స్థాయిలో కల్పించే దిశగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇందులో భాగంగా జిల్లాలో 150 మందిని నిజంగా వ్యాపారం చేయాలని ఉత్సాహంగా ఉన్న వారిని గుర్తించి వారు వ్యాపార అభివృద్ధికి తోడ్పడేందుకు ప్రయత్నించగా 312 మంది ఔత్సాహిక వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారని, అందులో ఇప్పటికే 179 మందికి ఆర్థిక సహాయం అందించి వారి పురోభివృద్ధికి తోడ్పడ్డామని అందులో ఇప్పటికే154 యూనిట్లు ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. నాగాయలంకలో ఒక స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యురాలు ఇదివరకు టీ దుకాణంలో కూలికి పనిచేస్తూ నేడు ప్రభుత్వ సహకారంతో కొల్హాపురి బెల్లం టి పేరుతో సొంతంగా దుకాణం పెట్టుకుని అధికంగా ఆదాయం పొందుతుందన్నారు.అలాగే కంకిపాడు లో ఓ మహిళ కూడా రొయ్యలతో ఆకృతులను మలుచుతూ రైల్వే వారి నుండి 20 లక్షల కాంట్రాక్టు పొందారన్నారు.మరో మహిళ మిఠాయిల దుకాణం నడుపుతూ స్వీట్ మ్యాజిక్ వారితో అనుసంధానం చేయడంతో మంచి ఆదాయం పొందుతుందన్నారు. .మరో మహిళ అవనిగడ్డలో డ్రై క్లీనింగ్ లాండ్రీ పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకొని నలుగురికి ఉపాధి కల్పిస్తూ మంచి ఆదాయం పొందుతున్నారన్నారు. ఇలా నిజంగా మంచి వ్యాపారం చేస్తూ నలుగురికి ఉపాధి కల్పిస్తూ వారు కూడా ఆదాయం పొందుతున్నారన్నారుఇంకా ఎవరైనా ఆసక్తి కలవారు ఉంటే డిఆర్డిఏ వారిని గాని లేదా ప్రతి సోమవారం జరిగే మీకోసం కార్యక్రమంలో వచ్చి కలవాలని వారికి చేతనైన ఆర్థిక సహాయం అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈసారి బ్యాంకు లింకేజీల్లో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని 799 కోట్ల రూపాయల లక్ష్యానికి గాను 864 కోట్ల రూపాయల రుణాలు అందించి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాగే శ్రీనిధి పథకంలో కూడా జిల్లా లక్ష్యం 153 కోట్ల రూపాయలు కాగా 166 కోట్ల రూపాయలు చేసి జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారు. పంట కాలవల్లో వృధాగా పెరుగుతున్న గుర్రపుడెక్కతో చిన్నాపురంలో స్వయం సహాయక సంఘాల మహిళలు 24 మందికి వినూత్నంగా వివిధ కళాకృతులను తయారు చేయుటలో శిక్షణను ఇచ్చామని, వారికి 28 వేల రూపాయల ఆదాయం లభించిందన్నారు. ఇంకా హయాళులు పేరుతో ఇటీవల విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడులు భాగస్వామ్య సదస్సులో ప్రదర్శనకు ఉంచగా 10 లక్షల రూపాయల ఆర్డరు లభించిందన్నారు ఆ ప్రకారం వ్యర్థాల నుండి సంపదను పెంపొందించే దిశగా చొరవ తీసుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో మరింత ఎక్కువ మందికి శిక్షణ ఇచ్చి వారి ఆర్థిక పురోభివృద్ధికి జీవనోపాధికి తోడ్పడతామన్నారుజిల్లాలో గ్రీన్ క్లైమేట్ ఫండ్ కింద 27 పీతల పెంపకం యూనిట్లను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. వీటికి బహిరంగ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు.నూతన సంవత్సరం 2026 లో మరో 500 పీతల పెంపకం యూనిట్లను నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అన్ని విధాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు.గత సంవత్సరం కొన్ని సమస్యల వలన మంజూరై కూడా 377 పరిశ్రమల యూనిట్లు నెలకొల్పలేదని ఆ సమస్యలన్నిటిని పరిష్కరించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని త్వరలో యూనిట్లు ప్రారంభించడం జరుగుతుందన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా జిల్లాల్లో 455.84 కిలోమీటర్ల రహదారులను విజయవంతంగా నిర్మించామన్నారు. కానూరు వద్ద ఒక ప్రాథమిక కేంద్రాన్ని కొత్తగా మంజూరు చేశామని త్వరలో నెలకొల్పుటకు చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామ పంచాయతీల పరిధిలో కొత్త విధానాలతో ఆదాయం పెంపుదలకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా గన్నవరం పంచాయతీ పరిధిలో క్రికెట్ బాక్సు కుంభకోణం కాఫీ ఇతర ఆదాయ వనరులు పెంచుకునే విధంగా పంచాయతీలు బలోపేతం చేసే విధంగా ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.జిల్లాలో 236 పంచాయతీల్లో ఇన్ లైన్ క్లోరినేషన్ చేపట్టామని ఆటోమేటిక్గా క్లోరినేషన్ పూర్తయ్య దిశగా పనులు జరుగుతున్నాయన్నారు..జిల్లాలో 6 పంచాయతీలను ఉత్తమ పంచాయతీలుగా గుర్తిస్తూ ఐఎస్ఓ ధ్రువీకరణ పత్రం వచ్చిందన్నారు. జిల్లాలో 9 స్వచ్ఛ రథాలు ప్రారంభించి స్వచ్ఛత కార్యక్రమాలు పై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. కొత్తగా 3177 ఇళ్లకు అసెస్మెంట్ గుర్తించి డిమాండ్ ఇచ్చి పన్ను వసూలుకు చర్యలు తీసుకోగా అదనంగా ఆరు కోట్ల రూపాయల ఆదాయం లభించి రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలిచిందన్నారుజిల్లాకు సంబంధించి తనకు సంతృప్తిని ఇచ్చే కార్యక్రమం 17 మంది అనాథ పిల్లలకు మంచి జీవితాన్ని ఇచ్చే విధంగా దత్తత కార్యక్రమం పూర్తి చేశామన్నారు ఇందులో ఇద్దరు ప్రవాస భారతీయులకు దత్తత చేశామన్నారు.ఇందుకోసం కృషి చేసిన మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులను అభినందిస్తున్నానన్నారు.ప్రతి సోమవారం ప్రజల నుండి అందే మీకోసం అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రతి అర్జీని పరిష్కరించడం జరుగుతుందన్నారు.రెవెన్యూ శాఖ ద్వారా 1196 మంది కుటుంబాలకు చెందిన 320 ఎకరాలను 22 ఏ జాబితా నుండి తొలగించి వారికి మేలు కలిగించామన్నారు జిల్లాలో సుమోటో కరెక్షన్లు వస్తే 655 దస్త్రాలను సరిచేసి పరిష్కరించడం జరిగిందన్నారు.ప్రకృతి వైపరీత్యాల యాజమాన్యం కింద మోంతా తుఫాను సందర్భంగా అధికార యంత్రాంగం అంతా చాలా అప్రమత్తంగా సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు.జిల్లాలో 238 పునరావాస సహాయక శిబిరాలను ఏర్పాటు చేశామని అందులో 23,744 కుటుంబాల వారికి ఆశ్రయం కల్పించామన్నారు. తుఫానుగు పడిపోయిన 1476 చెట్లను మరుసటి రోజు ఉదయానికి తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశామని, 777 విద్యుత్ స్తంభాలు కూలిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగగా ఒక్క సబ్ స్టేషన్ మినహా మిగిలినవన్నీ 24 గంటల్లోగా పునరుద్ధరించామన్నారు.ప్రజల సమస్యలు ఇబ్బందులు మాదిరిగానే ఉద్యోగులకు కూడా సంక్షేమం కూడా దృష్టిలో ఉంచుకొని 239 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామని, 140 కారుణ్య నియామకాలు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. జిల్లాలో నీటి పన్ను 17.28 కోట్ల రూపాయలు వసూలు చేసి రాష్ట్రంలోనే జిల్లా మూడో స్థానంలో నిలిచిందన్నారు జిల్లాలో యోగాంధ్ర, సూపర్ జీఎస్టీ కార్యక్రమాలను చాలా విజయవంతంగా నిర్వహించామన్నారు.ప్లాస్టిక్ రహిత ప్రదేశంగా కలెక్టరేట్ను తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వచ్చే 15 రోజుల్లోగా కలెక్టరేట్లో అమృత కృష్ణ పేరుతో మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఆ తర్వాత గాజు సీసాలు తప్ప ప్లాస్టిక్ సీసాల వాడకం పూర్తిగా నిషేధిస్తామన్నారు.అంతేకాకుండా ప్రతి శనివారం శబ్ద కాలుష్యము వాయు కాలుష్యము నియంత్రించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధన దిశగా కలెక్టరేట్లో పనిచేసే ఉద్యోగులందరినీ సైకిల్ పైన గాని, కాలినడకన గాని విధులకు రావాలని సూచించామన్నారు. ఇది నిరంతరం గత కొన్ని వారాలుగా కొనసాగుతుందన్నారు.. ఇది ఇంకా చిత్తశుద్ధితో మరింత పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. సూర్యాఘర్ పథకం అమలులో 5318 గృహాలకు సౌరఫలకాలను ఏర్పాటు చేసి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం హర్షనీయమన్నారు. హర్షణియమన్నారుఅలాగే అన్ని వసతి గృహాల్లోనూ జిల్లా ఖనిజనిధుల నుండి మరమ్మతులు చేపట్టి పూర్తి చేశామని, అంటు వ్యా వ్యాధులు ప్రబలకుండా, మంచినీరు కలుషితం కాకుండా, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రతి వసతి గృహానికి ఒక నోడల్ అధికారిని నియమించి మెరుగైన వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకున్నామన్నారుగత సంవత్సరం జనవరి ఒకటో తేదీన , పూల బొకేలు మిఠాయిలకు బదులుగా పుస్తకాలు ఇవ్వాలని పిలుపు ఇచ్చామని ఆ వచ్చిన పుస్తకాలను మీకోసం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయంలో పొందుపరిచామన్నారు. అదేవిధంగా ఈసారి జనవరి ఒకటో తేదీన కృష్ణ సంకల్పం పేరుతో జిల్లాలోని 42 బాలికల వసతి గృహాలకు అవసరమైన ఇన్సినీరేటర్లు సరఫరా చేసేందుకు, కింద కూర్చొని చదువుకునేందుకు విద్యార్థులకు అవసరమైన 534 చిన్న సైజు బల్లలను అందజేయనున్నామన్నారు. జిల్లాలో ఇన్ని రకాల మంచి కార్యక్రమాలను చేపట్టి సజావుగా అమలు చేయుటకు సహకారం అందిస్తున్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ టీం కృష్ణ అందరికీ అభినందిస్తున్నారు.ప్రత్యేకించి ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో విశేషంగా కృషి చేస్తున్న ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలలో ఒకటైన మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.కాబోయే రోజుల్లో కూడా ఇలాగే అందరూ కలిసికట్టుగా జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నానన్నారు.

# 9 వ డివిజన్‌లో అట్టహాసంగా ప్రారంభమైన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం

## ఏలూరులో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ..










ఏలూరు, డిసెంబర్ 31:-ఏలూరు జిల్లాలో పండగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పేర్కొన్నారు.. స్థానిక 9వ డివిజన్ ఏడు కాలువల సెంటర్, కనకదుర్గమ్మ గుడి వద్ద జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎమ్.ఆర్. పెదబాబు తో కలిసి పాల్గొన్నారు. ఈ డివిజన్ లో లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేయడంతో వారి కళ్ళల్లో ఆనందం వ్యక్తం అయింది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పండగ వాతావరణంలో కొనసాగింది. కొత్త సంవత్సరం సందర్భంగా ముందు రోజే అనగా ఈరోజు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఉదయం 5 గంటల నుండే ప్రజాప్రతినిధులు, అధికారులు పెన్షన్ల పంపిణీలో నిమగ్నమయ్యారు. లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడంతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ మొత్తాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ముఖ్య మంత్రి చంద్రబాబు హయాంలో పేదలకు మేలు జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పెన్షన్ల పెంపు హామీని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ఇచ్చిన మేనిఫెస్టో అమలుకు చేపట్టిన చర్యలు, అందించిన పథకాలు, చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను ప్రజలకు సవివరంగా వివరిస్తూ, వారిలో భరోసా నింపుతూ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందర్నీ కలుపుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు 9 వ డివిజన్‌లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పండుగ వాతావరణంలో ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు గారితో కలిసి ఎమ్మెల్యే బడేటి చంటి నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ముందుగా నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో మొదటి తేదీనే పెన్షన్లు ఇవ్వాలని ఉద్దేశంతో మొదటి తేదీ ఆంగ్ల నూతన సంవత్సరం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. భర్త చనిపోయిన పెన్షన్లు రాలేని మహిళకు సుమారు 20 మందికి పింఛన్లు ఇవ్వడం జరిగిందన్నారు. రోడ్లు విషయంలో కూడా 5 సంవత్సరాలుగా ప్రజలెన్నో ఇబ్బందులు పడ్డారని, ప్రజలు అనేక విమర్శలు చేసినప్పటికీ సంక్రాంతికి గోతులు లేని రోడ్డుమీద ప్రయాణించాలని నియమా నిబద్ధత పెట్టుకొని పట్టుదలగా అన్ని సక్రమంగా చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఏదైతే మాకు బాధ్యతతో ఓట్లు వేశారో ఆ బాధ్యతను నెరవేర్చాల్సిన బాధ్యత మాపైన ఉంది కాబట్టి ఆ బాధ్యతను నెరవేరుస్తున్నామన్నారు.జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని, ప్రజల సమస్యలను తీర్చేందుకు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా ఉన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు. సామాజిక భద్రత అది కూడా డబ్బుతో కూడిన భద్రత ప్రతి ఒక్కరి హక్కు. రేపు ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఈరోజున ఏలూరు నగరం లో పింఛన్లు పంపిణీ పండుగ వాతావరణం లో జరుగుతుందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్ మొత్తాలను లబ్దిదారులకు అందజేయడంతో వారంతా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ప్రతినెలా ఒకటవ తేదీనే పెన్షన్ ను అందిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని తెలిపారు. తమకు జై కొట్టిన వారికే సంక్షేమాలు అమలు చేసిన గత వైసిపి ప్రభుత్వ పెద్దలు, పారదర్శక విధానాలకు తిలోదకాలిచ్చేశారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలే లక్ష్యంగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక ప్రణాళికలతో, తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. దీంతో అనేక మంది ప్రజలు క్యాంపు కార్యాలయానికి క్యూ కడుతున్నారు. విజన్ ఉన్న చంద్రబాబు నాయుడు, ఆశయంతో పవన్ కళ్యాణ్, దేశ అభివృద్ధిని ఆకాంక్షించే మోడీ గారి సారధ్యంలో రాష్ట్రం డబుల్ ఇంజన్ సర్కార్ కూటమి ప్రభుత్వం ప్రజల్లోకి దూసుకుపోతుందన్నారు. ఒకపక్క పెన్షన్ విషయంలో గాని, రోడ్లు మౌలిక సదుపాయాల విషయంలో గానీ, ఉపాధి కేంద్రాలు నెలకొల్పే ప్రక్రియ చాలా వేగంగా జరుగుతున్నాయన్నారు.. ఐదు సంవత్సరాల వైసిపి పరిపాలనలో గాడి తప్పినా పరిపాలనను ఈరోజున గాడిలో పెట్టి, పూర్తి కోఆర్డినేషన్తో ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇదివరకు పెన్షన్లు ఎప్పుడు ఇస్తారో తెలియని అయోమయ స్థితిలో ప్రజలు ఉన్నారని, ఈరోజున ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందించే ఘనత కూటమి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. రైతాంగాన్ని అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని మంచి పరిపాలన అందిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం పట్ల ప్రజలంతా చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు. 2026లో ఏలూరు నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి సాధించాలని రెడ్డి అప్పలనాయుడు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఈడ చైర్మన్ పెద్ది బోయిన శివ ప్రసాద్, ఏఎమ్సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎమ్.ఆర్. పెదబాబు, స్థానిక కార్పొరేటర్ సబ్బన శ్రీనివాస్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, జనసేన నగర అధ్యక్షులు వీరంకి అంజిత్ కుమార్ (పండు), 9 వ డివిజన్ జనసేన నాయకులు కీర్తి సత్యకృష్ణమ నాయుడు, షేక్ కరీమ్, వనిత, హరిప్రసాద్, దొరబాబు, మణికంఠ, లోవరాజుమరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం, బీజేపీ ఉమ్మడి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సంక్రాంతికి ఊరు వెళ్లేవారికి తీపికబురు.. కొత్తగా మరో 11 రైళ్లు, పూర్తి వివరాలివే




అమరావతి : సంక్రాంతి పండగ వేళ రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. రద్దీని తగ్గించేందుకు అదనంగా 11 ప్రత్యేక రైళ్లను నడపనుంది. జనవరి 7 నుంచి 12 వరకు కాకినాడ, వికారాబాద్, పార్వతీపురం, సికింద్రాబాద్ మధ్య ఈ రైళ్లు తిరుగుతాయి. విశాఖపట్నం-చర్లపల్లి, అనకాపల్లి-వికారాబాద్ మార్గాల్లో కూడా ప్రత్యేక రైళు అందుబాటులో ఉంటాయి. టికెట్ బుకింగ్‌లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఏపీలో రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే తీపికబురు చెప్పింది. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో 11 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్లు జనవరి 7 నుంచి 12వ తేదీ వరకు కాకినాడ, వికారాబాద్, పార్వతీపురం, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య రాకపోకలు సాగిస్తాయి. ముఖ్యంగా కాకినాడ టౌన్-వికారాబాద్ (07186), వికారాబాద్-పార్వతీపురం (07461), పార్వతీపురం-వికారాబాద్ (07462), పార్వతీపురం-కాకినాడ టౌన్ (07463), సికింద్రాబాద్-పార్వతీపురం (07464), పార్వతీపురం-సికింద్రాబాద్ (07465) వికారాబాద్-కాకినాడ టౌన్ (07185, 07187), కాకినాడ టౌన్-వికారాబాద్ (07460) మార్గాల్లో ఈ రైళ్లు నడుస్తాయి. ఈ ప్రత్యేక రైళ్లలో ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. 1ఏసీ, 2ఏసీ, 3ఏసీ వంటి ఎయిర్ కండిషన్డ్ కోచ్‌లతో పాటు, స్లీపర్ కోచ్‌లు, సెకండ్ క్లాస్ కోచ్‌లు కూడా అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యేక రైళ్ల టికెట్ బుకింగ్‌లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ప్రయాణికులు తమ టికెట్లను వెంటనే బుక్ చేసుకోవాలని సూచించారు. మరోవైపు దక్షిణ మధ్య రైల్వే సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. విశాఖపట్నం-చర్లపల్లి స్పెషల్ రైలు (08511) జనవరి 10, 12, 17, 19 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. ఈ రైలు విశాఖపట్నంలో ఆయా తేదీల్లో సాయంత్రం 5.30కి బయలుదేరుతుంది.. మరుసటిరోజు ఉదయం 8.15కి చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రైలు తిరుగు ప్రయాణంలో 11, 13, 18, 20 తేదీల్లో.. చర్లపల్లిలో మధ్యాహ్నం 3.30కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7 గంటలకు విశాఖపట్నం వస్తుంది. అనకాపల్లి-వికారాబాద్ ప్రత్యేక రైలు (07416) జనవరి 18వ తేదీ రాత్రి 9.45కి అనకాపల్లిలో బయలుదేరి.. మరుసటిరోజు మధ్యాహ్నం 12.30కి వికారాబాద్ వెళుతుంది. ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.. అందుకే రైల్వేశాఖ అదనంగా రైళ్లు నడుపుతోంది. ఈ ఏడాది కూడా ప్రజల నుంచి డిమాండ్ ఉండటంతో దక్షిణ మధ్య రైల్వే అదనంగా రైళ్లను అందుబాటులోకి తీసుకొస్తోంది.

# ఒకే మండలంలో తహసీల్దార్ సహా 21మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాక్..




అమరావతి : ఒకే మండలంలో పనిచేసిన 21 మంది రెవెన్యూ అధికారులపై ఏపీ ప్రభుత్వం కఠిన చర్యలకు ఆదేశించింది. ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రైవేట్ వ్యక్తిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించడం, హాజరు రిజిస్టర్ నిర్వహణలో నిర్లక్ష్యం, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీలో లోపాలు, మీసేవ దరఖాస్తుల తిరస్కరణ, డబ్బులు వసూలు చేయడం వంటి అవకతవకలు బయటపడ్డాయి. ఈ వ్యవహారంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్‌ఐలు, వీఆర్వోలతో సహా పలువురిపై చర్యలు తీసుకోనున్నారు.%ఏపీ ప్రభుత్వం ఒకే మండలంలో పనిచేసిన అధికారులు, ఉద్యోగుల సహా 21మందిపై చర్యలకు ఆదేశించింది. 2020 సెప్టెంబర్ 2న ఏసీబీ తనిఖీలు నిర్వహించింది. అయితే విశాఖపట్నం జిల్లా (ప్రస్తుత అనకాపల్లి జిల్లా) కశింకోట మండలంలో కూడా అధికారులు దాడులు చేయగా.. లోటుపాట్లను గుర్తించారు. ప్రైవేట్ వ్యక్తిని ప్రభుత్వ అనుమతి లేకుండా కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించారని తేలింది. అంతేకాదు మరికొన్ని లోపాలను గుర్తించారు. కశింకోట మండలంలో పనిచేసిన తహసీల్దార్ సుధాకర్.. ప్రభుత్వ అనుమతి లేకుండానే ఒక ప్రైవేట్ వ్యక్తిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించి, వారికి నెలవారీ జీతం కూడా చెల్లించినట్లు విచారణలో తేలింది. ఇది తీవ్రమైన అవినీతి చర్యగా పరిగణించారు.డిప్యూటీ తహసీల్దార్ (డీటీ), మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్‌ఐలు) కూడా హాజరు రిజిస్టర్ నిర్వహణలో, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీలో, మీసేవ దరఖాస్తులను సకాలంలో ప్రాసెస్ చేయడంలో విఫలమయ్యారు. వారి కార్యాలయాల్లో బీరువాలో, చేతి సంచుల్లో డబ్బుల్ని కూడా ఏసీబీ అధికారులు గుర్తించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలను బాక్సుల్లో పెట్టి, వాటిని రిజిస్టర్‌లో నమోదు చేయకుండానే ఉంచడం, ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను డౌన్‌లోడ్ కూడా చేసుకోకుండానే గడువు ముగిసే సమయానికి తిరస్కరించడం వంటి నిర్లక్ష్య బయటపడింది.కుల ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్, పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ కోసం కూడా అధికారులు డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలు లభించాయి. రికార్డులను కూడా సరిగా నిర్వహించలేదని గుర్తించారు. ఈ అవకతవకలపై ఆధారాలతో సహా కేసు నమోదు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో మొత్తం 21 మంది రెవెన్యూ అధికారులు ఉన్నారు. వీరిలో పదవీ విరమణ చేసిన తహసీల్దార్ కూడా ఉన్నారు. ఆధారాలతో సహా కేసు నమోదు చేయగా.. తాజాగా తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఇద్దరు ఆర్‌ఐలు, 14 మంది వీఆర్వోలు, సర్వేయర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్వోలు మ్యుటేషన్ దరఖాస్తుల్ని పరిశీలించకుండానే తిరస్కరించినట్లు తేలిందట.. అలాగే డబ్బులు డిమాండ్ చేసినట్లు గుర్తించారట.. డబ్బులు ఇవ్వకపోతే దరఖాస్తుల్ని తిరస్కరించారట.. ఈ క్రమంలోనే క్రమశిక్షణా చర్యలకు ఆదేశించారు.




అమరావతి : శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కేసులో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. 2019లో కొనుగోళ్ల కమిటీ సభ్యురాలిగా ఉన్నప్పుడు జరిగిన నెయ్యి కొనుగోళ్లపై ఆరా తీశారు. వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్న అప్పన్న ఖాతాలో డబ్బు జమ చేయడంపై మానవతా దృక్పథంతోనే సహాయం చేశామని వివరణ ఇచ్చారు. మాజీ బోర్డు సభ్యుడు పార్థసారథిని కూడా విచారించారు.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడిన కేసులో కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని సిట్ అధికారులు నెల్లూరులో ప్రశ్నించారు. ప్రశాంతిరెడ్డి 2019 సెప్టెంబర్ నుండి నాలుగు నెలల పాటు టీటీడీలో కొనుగోళ్ల కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. ఈ సమయంలో జరిగిన నెయ్యి కొనుగోళ్లపై అధికారులు ఆరా తీశారు. ముఖ్యంగా నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు ఎలా పిలిచారు, ఆ ప్రక్రియలో పాటించిన విధివిధానాలు ఏమిటని ప్రశాంతిరెడ్డిని అధికారులు అడిగినట్లు తెలుస్తోంది. అప్పటి టీటీడీ ఛైర్మన్, కొనుగోళ్ల కమిటీలోని ఇతర సభ్యులను ప్రశ్నిస్తున్న సమయంలోనే, ఆమెను కూడా విచారణకు పిలిచారు. ఈ కేసులో కల్తీ నెయ్యి సరఫరాకు సంబంధించి పూర్తి వివరాలు రాబట్టే పనిలో ఉన్నారు సిట్ అధికారులు.టీటీడీ మాజీ ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్న అప్పన్న బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడంపై ప్రశాంతిరెడ్డి వివరణ ఇచ్చారు. ఒక కీలక వైఎస్సార్‌సీపీ నాయకుడి అభ్యర్థన మేరకే ఈ డబ్బులు జమ చేశామని.. మానవతా దృక్పథంతోనే ఈ సహాయం చేశామని ఆమె తెలిపారు. గతంలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఒక ముఖ్య నాయకుడు అడిగినందువల్లే చిన్న అప్పన్న ఖాతాలో డబ్బులు వేశామని ప్రశాంతిరెడ్డి చెప్పారు.మొదట్లో నెలకు 50 వేల రూపాయలు, ఆ తర్వాత 25 వేల రూపాయలు చొప్పున కొంతకాలం ఇచ్చామని ప్రశాంతి రెడ్డి వివరించారు. తాము చాలా మందికి సహాయం చేస్తామని, అందులో భాగంగానే చిన్న అప్పన్నకు కూడా ఆర్థిక సహాయం చేశామన్నారు. చిన్న అప్పన్న తమ వద్ద ఎప్పుడూ పనిచేయలేదని, ఆయన తమకు పీఏగా కూడా లేరని ప్రశాంతిరెడ్డి స్పష్టం చేశారు. అంతేకాకుండా, చిన్న అప్పన్నకు ఢిల్లీలో ఉద్యోగం ఇప్పించాలని తాము సిఫార్సు చేయలేదని కూడా ఆయన చెప్పారు. టెండర్ నిబంధనలను సులభతరం చేసినప్పుడు తాను కొనుగోళ్ల కమిటీలో సభ్యుడిగా లేనని ప్రశాంతిరెడ్డి తెలిపారు.కల్తీ నెయ్యి కేసులో ఈ నెల 23న టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు, మంత్రి పార్థసారథిని సిట్ అధికారులు ప్రశ్నించారు. 2019 సెప్టెంబర్ నుంచి రెండేళ్లపాటు టీటీడీ పాలకమండలిలో సభ్యుడిగా ఉన్న పార్థసారథి.. అప్పట్లో కొనుగోళ్ల కమిటీలోనూ సభ్యుడిగా వ్యవహరించారు. కొవిడ్ మహమ్మారి ప్రారంభమైన తర్వాత, అంటే 2020 మార్చి నుంచి తాను టీటీడీ బోర్డు వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొనలేదని మంత్రి పార్థసారథి సిట్‌కు వివరించారు. కల్తీ నెయ్యి కొనుగోళ్ల గురించి తనకు ఎటువంటి సమాచారం లేదని ఆయన స్పష్టం చేశారు. అధికారులే అన్ని కొనుగోళ్లు, ఇతర వ్యవహారాలను చూసుకుంటారని, తమకు వాటిపై అవగాహన ఉండదని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.

# కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై తప్పుడు ప్రచారం.. ఆయన ఇంటి పేరుతో, ఫొటో వైరల్!



అమరావతి : కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ఆయన కార్యాలయం స్పష్టత ఇచ్చింది. ఆయనకు ఎలాంటి వ్యాపార సంబంధాలు లేవని, ట్రక్కింగ్, లాజిస్టిక్స్, రియల్ ఎస్టేట్, మైనింగ్, రవాణా రంగాల్లో ప్రమేయం లేదని తెలిపారు. ప్రజలు ఇలాంటి అబద్ధాలను నమ్మవద్దని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. %దీూచీూ% పనితీరుపై కూడా సమీక్షించారు.సోషల్ మీడియా వేదికగా కేంద్రమంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌పై జరుగుతున్న ప్రచారంపై ఆయన కార్యాలయం క్లారిటీ ఇచ్చింది. పెమ్మసానికి ఎలాంటి వ్యాపారాలు లేవని.. ఆయనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలనే ఉద్దేశంతోనే తాము క్లారిటీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తరఫున.. ఆయన కార్యాలయం ఒక ప్రకటనను విడుదల చేసింది.'తప్పుడు ప్రచారంపై హెచ్చరిక.. డా పెమ్మసాని చంద్రశేఖర్ గారికి భారత్‌లోని ఏ ట్రక్కింగ్ లేదా లాజిస్టిక్స్ కంపెనీలతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎటువంటి సంబంధం లేదు. ఆయన ఏ కంపెనీని నడపడం, నియంత్రించడం, ప్రోత్సహించడం లేదా మద్దతు ఇవ్వడం చేయడం లేదు. అలాగే, రియల్ ఎస్టేట్, మైనింగ్, రవాణా లేదా అనుబంధ రంగాల్లో ఆయనకు ఎటువంటి వ్యాపార సంబంధాలు లేవు. ఎక్కడైనా ప్రచారం అవుతున్న ఏ ప్రకటనలు, చిత్రాలు, ప్రచార సమాచారం లేదా ఆరోపణలు పూర్తిగా అబద్ధమైనవి, ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా ఉన్నాయి. ఇవి ఆయన గౌరవం, ప్రతిష్ఠను దెబ్బతీయాలనే దురుద్దేశంతో చేసిన చర్యలుగా పరిగణించబడతాయి' అని క్లారిటీ ఇచ్చారు.'డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు ఏ అక్రమ లేదా అనైతిక కార్యకలాపాలకు మద్దతు ఇవ్వరు, సహించరు కూడా. ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని మనవి చేస్తున్నాం. ఆయన పేరు లేదా ప్రతిష్ఠను అనధికారికంగా వినియోగించిన వారిపై, ముందస్తు సమాచారం లేకుండానే, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఇలాంటి తప్పుడు లేదా మోసపూరిత సమాచారాన్ని ఎవరైనా గమనిస్తే, తక్షణమే మా కార్యాలయానికి తెలియజేయగలరు' అంటూ ట్వీట్ చేశారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా బీఎస్‌ఎన్‌ఎల్ముందుకు సాగుతోందన్నారు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. నెలవారీ సమీక్షలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, హర్యానా బీఎస్‌ఎన్‌ఎల్ సర్కిళ్ల పనితీరును పరిశీలించామన్నారు. ఈ సమీక్షలో ఆంధ్రప్రదేశ్, యూపీ ఈస్ట్ సర్కిళ్లు మంచి ఫలితాలు కనిపించాయని.. ఈ ఫలితాలు సాధించిన అన్నిబీఎస్‌ఎన్‌ఎల్ బృందాలకు అభినందనలు తెలిపారు.

# సింహాచలం ఆలయ ప్రసాదంలో నత్త.. వీడియో వైరల్, ఆ జంటపై కేసు నమోదు




విశాఖపట్నం: సింహాచలం అప్పన్న ఆలయ పులిహోరలో నత్త వచ్చిందని ఓ జంట సెల్ఫీ వీడియో వైరల్ చేయడంతో దేవస్థానం అధికారులు స్పందించారు. ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేశారని గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రసాదం తయారీలో నత్త చేరే అవకాశం లేదని, ఆ జంటనే నత్తను కలిపి వీడియో తీసి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై గోపాలపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు.విశాఖపట్నం జిల్లా సింహాచలం అప్పన్న ఆలయ ప్రసాదంలో నత్త వచ్చిందని ఓ జంట సెల్ఫీ వీడియో వైరల్ అయ్యింది. తాము కొనుగోలు చేసిన పులిహోరలో నత్తగుల్ల వచ్చిందని ఆరోపించారు. సింహాచలంలో ప్రసాదం కొనేముందు ఒకటికి రెండు సార్లు చూసుకోవాలంటూ ఆ జంట చెప్పుకొచ్చింది. అయితే సింహాచలం దేవస్థానం అధికారులు వెంటనే స్పందించారు. సెల్ఫీ వీడియో చేసి వైరల్ చేసి వ్యక్తులపై గోపాలపట్నం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు.. ఉద్దేశపూర్వకంగా ఆ జంట ఆరోపణలు చేసిందని పేర్కొన్నారు. దీంతో వారిపై కేసు నమోదు చేశారు.'సింహాచలం ఆలయంలో భక్తుడు, భక్తురాలు దర్శనం తర్వాత పులిహోర ప్రసాదం కొనుగోలు చేశారు.. అయితే ఆ ప్రసాదంలో నత్త వచ్చిందని వీడియో పోస్ట్ చేశారు. భక్తుల్ని హెచ్చరిస్తూ ప్రసాదం కొనుగోలు చేసే ముందు చూసుకోవాలని చెప్పారు. అయితే ప్రసాదం కౌంటర్‌లోవారికి చెప్పగా.. వారు మరో పులిహోర ప్రసాదం ప్యాకెట్ ఇచ్చినట్లు వారే స్వయంగా చెప్పారు. పులిహోర ప్రసాదం తయారీ విభాగంలో సోషల్ మీడియాలో ఈ జంట పోస్ట్ చేసిన వీడియోను పరిశీలించిన తర్వాత అనుమానాస్పదంగా అనిపించింది.పులిహోర తయారీకి అవసరమైన చింతపండు నానబెట్టిన తర్వాత మిషన్ల ద్వారా గుజ్జు తీస్తారు. కాబట్టి చింతపండులో నత్త వచ్చే అవకాశం లేదు. పులిహోరలో వేసే పోపు సామాన్లైన ఎండుమిర్చి, ఆవాలు, శెనగపప్పు, వేరుశెనగపప్పు, మెంతులు ముందుగానే నూనెలో వేయించి కలుపుతారు. కాబట్టి పోపుల తయారీలో కూడా నత్త వచ్చే అవకాశం లేదు. పోపులకు సంబంధించిన సామాన్లను సెంట్రల్ స్టోర్స్ నుంచి బాగుచేసిన తర్వాతే ప్రసాదంలోకి వాడతారు' అని తెలిపారు.పులిహోర తయారీకి అవసరమైన బియ్యాన్ని బాయిలర్‌లలో పసుపుతో ఉడికించిన తర్వాతే కలపడానికి పెద్ద స్టీల్ ట్రేలో పోస్తారు. అక్కడ ఉండేవారు చాలా జాగ్రత్తగా ఉంటారు.. తలకు క్యాప్ పెట్టుకుని గరిటెలతో కలుపుతారు. కాబట్టి అక్కడ కూడా నత్త కలిసే అవకాశం లేదు. పులిహోర తయారు చేసే సిబ్బంది కూడా తాము 30 ఏళ్లుగా అక్కడే పనిచేస్తున్నామని.. ఇప్పటి వరకు ఇలాంటి ఘటనలు జరగలేదని లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఈ నెల డిసెంబర్ 29 2025న 15వేల పులిహోర ప్యాకెట్లు విక్రయించారు. పులిహోర రుచిలో, పరిమాణంలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. సోషల్ మీడియా వేదికగా భక్తులు కూడా భక్తులు ఆలయ అధికారులకు ఫిర్యాదు ఇవ్వలేదు. పులిహోర తయారీకి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు.. ఇలా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తొలిసారి' అన్నారు.'పులిహోర కౌంటర్‌లో ఉద్యోగి కూడా తాను ఎలాంటి పరుషపదజాలం ఉపయోగించలేదని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. కానీ ఇలాంటి ఘటనలతో భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉంది. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోను పరిశీలించిన తర్వాత.. ఆ ఇద్దరు భక్తులు కౌంటర్‌లో పులిహోర ప్యాకెట్ కొనుగోలు చేసిన తర్వాత బయటకు తీసుకెళ్లి నత్తను కలిపి.. కొంత సమయం తర్వాత తీసుకొచ్చి ఇలా చూపించినట్లుగా అనుమానం ఉంది. ఈ ఘటనపై గోపాలపట్నం %ూఊ% విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది కోరుచున్నాము' అని దేవస్థానం ఏఈవో రమణమూర్తి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆ జంటపై బీఎన్ఎస్ 298, 353(1) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఏపీని భయపెడుతున్న స్క్రబ్ టైఫస్.. 2 వేలకు పైగా పాజిటివ్ కేసులు.. ఎక్కువగా ఆ జిల్లాలోనే

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో స్క్రబ్ టైఫస్ వ్యాధి కలకలం రేపుతోంది. ఇప్పటికే 22 మంది మరణించగా.. గడిచిన రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. చిత్తూరు జిల్లాలో అత్యధిక కేసులు నమోదవుతుండగా.. తర్వాత స్థానాల్లో తిరుపతి, కాకినాడ, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఇక్కడ కూడా స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయి. అపరిశుభ్రత, అవగాహన లోపమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. సకాలంలో గుర్తిస్తే ప్రాణాపాయం ఉండదని వైద్యులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్క్రబ్ టైఫస్ వ్యాధి వణికిస్తోంది. రోజురోజుకు రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ కేసులు, మరణాలు గణనీయంగా పెరుగుతున్నాయి. అయితే ఏపీలో స్క్రబ్ టైఫస్ కేసులు గత రెండు సంవత్సరాల నుంచే నమోదవుతున్నా... అధికారికంగా మరణాలు సంభవించినట్లు వివరాలు లేవు. కానీ ఈ సంవత్సరం మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఇప్పటి వరకు ఏపీలో స్క్రబ్ టైఫస్ బారిన పడి 22 మంది మరణించారు. గత రెండేళ్ల నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 2 వేలకు పైగా పాజిటివ్ కేసులు నమోదు కాగా... అత్యధికంగా చిత్తూరు జిల్లాలో ఎక్కువ కేసులు నమోదయ్యాయి.రెండేళ్ల నుంచి ఏపీలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు అవుతున్నాయి. 2023లో 548, 2024 సంవత్సరంలో 514 కేసులు నమోదు కాగా... ఈ సంవత్సరం ఇప్పటి వరకు 491 కేసులు నమోదయ్యాయి. మరో వైపు తిరుపతి జిల్లాలోనూ కేసులు పెరుగుతున్నాయి. కాకినాడ, విశాఖపట్నం జిల్లాలు కూడా ఆందోళనకర సంఖ్యలో స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయి.పరిసరాల అపరిశుభ్రత, అవగాహన లేమి స్క్రబ్ టైఫస్ వ్యాప్తికి ప్రధాన కారణాలు అంటున్నారు. అయితే స్క్రబ్ టైఫస్ వ్యాధిని సకాలంలో గుర్తిస్తే పెద్దగా సమస్య ఉండదని వైద్యులు చెబుతున్నారు. కానీ చాలామంది జ్వరానికి వాడే సాధారణ మందులు వాడి, పరిస్థితి తీవ్రమయ్యాకే ఆసుపత్రులకు వెళ్తున్నారని తెలిపారు. అందువల్లే ప్రాణాపాయం ఏర్పడుతోంది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, వ్యాధి నివారణ చర్యలపై అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం అంటున్నారు నిపుణులు.అపరిశుభ్ర పరిసరాలు, వ్యవసాయ ప్రాంతాలు, తేమ ఎక్కువగా ఉండే పొదల్లో తేవీటి పురుగు (చిగ్గర్ మైట్) ఎక్కువగా తిరుగుతుంది. దీని కాటు వల్లే స్క్రబ్ టైఫస్ వస్తుంది. ఈ పురుగు కొత్తది కాదని, ఏళ్లుగా ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే గత కొన్నాళ్లుగా ఈ పురుగు ఎందుకు ప్రమాదకరంగా మారిందనేది నిపుణులకు ఇంకా అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్నా... ఆంధ్రప్రదేశ్‌లోనే మరణాలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.స్క్రబ్ టైఫస్ కేసులు మరింత పెరుగుతుండటంతో... దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయడానికి, బ్యాక్టీరియాలోని రకాలను గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి సంవత్సరం ఒక అంటువ్యాధి ప్రజారోగ్యానికి సవాలుగా మారుతున్న నేపథ్యంలో... వైద్య రంగ నిపుణులను సలహాదారులుగా నియమించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా, అంటువ్యాధుల నివారణకు జాతీయ వైద్య సంస్థలు, కీలక రంగాల నిపుణులతో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ టాస్క్‌ఫోర్స్ వ్యాధి నియంత్రణకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తుంది.

# విద్యార్థులకు న్యూ ఇయర్ గిఫ్ట్.. బ్రేక్‌ఫాస్ట్‌గా బిర్యానీ..



హైదరాబాద్: తెలంగాణ సర్కార్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే కొత్త సంవత్సరం నుంచి ఉదయం అల్పాహారం అందించాలని నిర్ణయించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పూర్తి స్థాయిలో అమలు చేయనుంది. పేద విద్యార్థులకు పోషకాహారం, హాజరు శాతం పెంచడమే దీని లక్ష్యం. దీనితో పాటు ఇంటర్ కాలేజీల్లోనూ మధ్యాహ్న భోజనం, కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ చర్యల వల్ల ప్రభుత్వ కాలేజీలు, పాఠశాల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణ సర్కార్... రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శుభవార్త చెప్పింది. వచ్చే కొత్త సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం (టిఫిన్) అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. దీని వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య పెరుగుతుందని సర్కార్ భావిస్తోంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఈ అల్పాహార పథకాన్ని పూర్తిగా అమలు చేయడానికి పాఠశాల విద్యాశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పేద విద్యార్థులకు పోషకాహారం అందించడంతో పాటు, పాఠశాలల్లో హాజరుశాతాన్ని పెంచడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం.ఈ పథకాన్ని అమలు చేయడానికి సుమారు రూ.400 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పథకంలో భాగంగా వారంలో 3 రోజులు అన్నంతో చేసే వంటలు (పులిహోర, వెజ్ బిర్యానీ, కిచిడీ వంటివి), మరో రెండు రోజులు ఉప్మా వంటి వాటిని అందించాలని అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని సుమారు 24 వేల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 17 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందుతోంది. దీనికి అదనంగా టిఫిన్ కూడా అందించడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.ఇప్పటి వరకు పాఠశాలలకే పరిమితమైన మధ్యాహ్న భోజనం పథకాన్ని... ఇకపై ఇంటర్ కాలేజీల్లో కూడా అమలు చేయాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో సుమారు 1.7 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ చదువుతుండగా... వీరందరికి మధ్యాహ్న భోజనం అందించే విషయంపై ఇంటర్ బోర్డు కసరత్తు చేస్తోంది. అలాగే, ఇంటర్ విద్యార్థులకు యూనిఫామ్స్ అందించే విషయంపై కూడా ఇంటర్ బోర్డు ఆలోచనలు చేస్తోంది. ఈ చర్యలన్నీ విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి సంక్షేమానికి దోహదపడతాయని భావిస్తున్నారు.ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేజీబీవీలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం 10వ తరగతి వరకు ఉన్న కేజీబీవీలను ఇంటర్మీడియట్ వరకు పెంచడానికి విద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో మొత్తం 495 కేజీబీవీలు ఉన్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి సుమారు 120 కేజీబీవీలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# తెలంగాణ రైతులకు న్యూ ఇయర్ ధమాకా..

హైదరాబాద్:తెలంగాణ రైతులకు రేవంత్ ప్రభుత్వం సంక్రాంతి కానుకగా 'రైతు భరోసా' నిధులను విడుదల చేసేందుకు సిద్ధమైంది. యాసంగి సాగుకు పెట్టుబడి సాయం అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో మాదిరిగానే ఎలాంటి కోతలు లేకుండా సాగు యోగ్యమైన భూములన్నింటికీ ఈ పథకం వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణ రైతులకు రేవంత్ ప్రభుత్వం నూతన సంవత్సర కానుకను ప్రకటించబోతోంది. యాసంగి సాగు పనుల్లో నిమగ్నమైన రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు 'రైతు భరోసా' నిధులను సంక్రాంతి పండుగ నాటికే వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వ్యవసాయ, ఆర్థిక శాఖలు కసరత్తును వేగవంతం చేశాయి. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో ఉత్సాహంగా ఉన్న ప్రభుత్వం.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రైతులకు ఈ సాయాన్ని సకాలంలో అందించి సానుకూలతను మరింత పెంచుకోవాలని భావిస్తోంది.గతంలో మాదిరిగానే ఎలాంటి కోతలు లేకుండా వ్యవసాయయోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా వర్తింపజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్లు సమాచారం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రైతు బంధు' పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా'గా మార్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఎకరానికి రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందజేస్తోంది. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటిన్నర ఎకరాలకు ఈ పథకం వర్తించే అవకాశం ఉంది.ప్రభుత్వం ఈసారి పారదర్శకతకు పెద్దపీట వేస్తోంది. సాగులో ఉన్న భూములను ఖచ్చితంగా గుర్తించేందుకు వ్యవసాయ శాఖ శాటిలైట్ సర్వేను ప్రాతిపదికగా తీసుకుంటోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో ఇప్పటికే ప్రయోగాత్మకంగా నిర్వహించిన ఈ సర్వే విజయవంతమైంది. క్షేత్రస్థాయిలో ఏఈవోలు సాగు వివరాలను సేకరిస్తున్నారు. గత ఏడాది యాసంగిలో సుమారు 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా.. ఈసారి కూడా అదే స్థాయిలో లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు జరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే సాగు లెక్కలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన భూములన్నింటికీ సంక్రాంతి లోపే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

# ద్రాక్షారామంలో అపచారం.. శివలింగం ధ్వంసం, ఘటనపై అనుమానాలు



అమరావతి : ద్రాక్షారామం భీమేశ్వరాలయంలో కపాలేశ్వర స్వామి లింగాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం కలకలం రేపింది. పోలీసులు 6 బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు స్పందించి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి పర్యవేక్షిస్తున్నారు. అయితే ఆలయంలో ధ్వంసమైన లింగం స్థానంలో కొత్త లింగాన్ని ప్రతిష్ఠించారు. శివలింగం ధ్వంసం చేసింది ఎవరు.. అసలు ఏం జరిగిందో తెలుసుకోవడానికి దర్యాప్తు కొనసాగుతోంది.ప్రసిద్ధ పంచారామ క్షేత్రాలలో ఒకటైన డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామం భీమేశ్వరాలయంలో అపచారం జరిగింది. ఆలయ ఉత్తర గోపురం వద్ద, సప్తగోదావరి ఒడ్డున ఉన్న కపాలేశ్వర స్వామి లింగాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. స్థానికులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. కాకినాడ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా సంఘటనా స్థలాన్ని పరిశీలించి, నిందితుల కోసం 6 బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు సంఘటనా స్థలం నుంచి కీలక ఆధారాలను సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి 6 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఆయన వివరించారు.శివలింగాన్ని సుత్తి వంటి ఆయుధంతో కొట్టి ధ్వంసం చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. సంఘటనా స్థలంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో, చుట్టుపక్కల ఉన్న కెమెరాల ఫుటేజీని విశ్లేషించి ఆధారాలు సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ధ్వంసమైన శివలింగం స్థానంలో ఆలయ పండితులు వెంటనే మరో లింగాన్ని ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామంలో గుర్తు తెలియని వ్యక్తులు శివలింగాన్ని ధ్వంసం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. దేవదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శివలింగం ధ్వంసం ఘటనపై తాను జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో పాటు జిల్లా మంత్రితో మాట్లాడినట్లు మంత్రి ఆనం తెలిపారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఎంకు వివరించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని సీఎం ఆదేశించారు. ఘటనపై జరుగుతున్న దర్యాప్తు వివరాలను తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. ద్రాక్షారామంలో ధ్వంసమైన శివలింగం స్థానంలో నూతన శివలింగం పునఃప్రతిష్ఠ చేసినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి వివరించారు. వేదపండితులు, అర్చకులతో శాస్త్రోక్తంగా పునః ప్రతిష్ట చేపట్టినట్టు తెలిపారు. దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించినట్టు వివరించారు.

# తిరుమల శ్రీవారికి టీడీపీ ఎంపీ తండ్రి భారీ విరాళం.. మంచి మనసుతో పేద విద్యార్థుల కోసం



అమరావతి : తిరుమల శ్రీవారికి భక్తులు భారీ విరాళాలు అందిస్తున్నారు. తాజాగా గుంటూరు విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య, టీటీడీ ఎస్వీ విద్యాదాన ట్రస్ట్‌కు కోటి రూపాయల విరాళం ఇచ్చారు. మరోవైపు, వైకుంఠ ద్వార దర్శనాలు జనవరి 8 వరకు కొనసాగుతాయి. శ్రీ కపిలేశ్వరస్వామివారి తెప్పోత్సవాల్లో శ్రీ సుబ్రమణ్య స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వర్ణరథోత్సవం కూడా వైభవంగా జరిగింది.తిరుమల శ్రీవారిని నిత్యం వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు.. ఈ సమయంలో స్వామివారికి కానుకలు, విరాళాలు అందజేస్తుంటారు. కొంతమంది భక్తులు డబ్బులు, బంగారం, విలువైన వస్తువుల్ని నేరుగా ఆలయంలో హుండీలో వేస్తారు. కొందరు భక్తులు మాత్రం తిరుమల శ్రీవారి పేరుతో టీటీడీ నిర్వహించే ట్రస్టులకు విరాళాలు అందిస్తారు. మరికొందరు టీటీడీకి అవసరమైన వస్తువులు, మెషిన్లు, వాహనాలు.. ఇలా అవసరమైన వాటిని కానుకలుగా ఇస్తారు. టీటీడీ నిర్వహించే ట్రస్టుల ద్వారా భక్తులు, ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తాజాగా తిరుమల శ్రీవారికి మరో భక్తుడు భారీ విరాళాన్ని అందజేశారు.గుంటూరు విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత, నరసరావుపేట టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తండ్రి లావు రత్తయ్య టీటీడీ ఎస్వీ విద్యాదాన ట్రస్ట్‌కు రూ.1 కోటి విరాళం అందజేశారు. తిరుమలలోని క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడుని కలిసి విరాళం డీడీని అందజేశారు విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య. విజ్ఞాన్స్ సంస్థ తరపున విరాళం అందజేసిన దాతను టీటీడీ ఛైర్మన్ అభినందించారు. మరోవైపు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి.. జనవరి 8 వరకు ఈ దర్శనాలు కొనసాగనున్నాయి.తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం శ్రీ సుబ్రమణ్య స్వామివారు అభయమిచ్చారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు తెప్పోత్సవం కన్నులపండుగగా జరిగింది. విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై ఆశీనులైన శ్రీ సుబ్రమణ్యస్వామివారు పుష్కరిణిలో ఐదు చుట్లు తిరిగారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించారు. ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంకీర్తనలు అలపించారు.తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలలో స్వర్ణరథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుండి 10.30 గంటల నడుమ శ్రీవారి రథరంగ డోలోత్సవాన్ని పురమాడ వీధుల్లో నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ పర్వదినాన తిరుమల శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు.

# ఏపీ నిరుద్యోగులకు శుభవార్త.. 4 నెలల్లోనే ఉద్యోగం.. సంక్రాంతి తర్వాత ఐటీ జాబులు




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త్ చెప్పింది. రానున్న నాలుగు నెలల్లో వారికి ఉద్యోగం కల్పించే ప్రయత్నాలు చేస్తోంది. కౌశలం పోర్టల్ ద్వారా ఈ పని చేయనుంది. ఈ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న 24 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రైవేట్ కంపెనీలు తమకు కావాల్సిన నైపుణ్యాలున్న వారిని ఈ పోర్టల్ నుండే ఎంపిక చేసుకోవచ్చు. సంక్రాంతి తర్వాత భారీ ఐటీ జాబ్ ఫెయిర్ కూడా నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. మరీ ముఖ్యంగా ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు వచ్చే 4 నెలల్లో ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా ఏపీ ఐటీ శాఖ ప్రణాళిక రూపొందించింది. ఇంజినీరింగ్ పూర్తి చేసి... నిరుద్యోగులు, చిరుద్యోగులుగా ఉన్న సుమారు 24 లక్షల మంది సమస్త సమాచారాన్ని కౌశలం పోర్టల్‌లో ఉంచింది. నిరుద్యోగ యువత వివరాలను ఆర్టీజీఎస్ లోని డేటాలేక్ ద్వారా సేకరించిన అధికారులు... ఇప్పటికే వాటిని పరిశీలించారు. ప్రైవేటు కంపెనీలు తమ అవసరాలకు సరిపోయే స్కిల్స్ ఉన్నవారిని ఈ పోర్టల్ నుంచి ఎంపిక చేసుకోవచ్చు.ఈ పోర్టల్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం... అభ్యర్థులు, అగ్రిగేటర్లు, ఉద్యోగాలు ఇచ్చే సంస్థలు, టెస్టింగ్ ఏజెన్సీలు, నైపుణ్య శిక్షణ ఇచ్చే కంపెనీలు, ఇలా అన్నింటినీ ఒకే వేదికపైకి తెచ్చింది. కౌశలం పోర్టల్‌లో ఇంకా నమోదు చేసుకోని వారు ఎవరైనా ఉంటే... నేరుగా రిజిస్టర్ చేసుకోవచ్చు అని అధికారులు తెలిపారు. పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఐటీ శాఖ... ఒక ప్రత్యేకమైన లాగిన్‌ను కల్పించింది. దీనిలో వారికి ఒక ప్రత్యేకమైన వెబ్‌పేజీ ఉంటుంది.అభ్యర్థులు లాగిన్ కాగానే... వచ్చే హోం పేజీలో అభ్యర్థి పేరు, తండ్రి పేరు, పర్మినెంట్, కమ్యూనికేషన్ అడ్రెస్, ధ్రువీకరణ పత్రాలు, ఫోన్ నంబర్, విద్యార్హతలు, కోర్సు పాస్ అయిన సంవత్సరం, వారు సాధించిన మార్కులు, అభ్యర్థికున్న ఏఐ (%ూ×%) నైపుణ్యం, వేరే ఇతర ప్రొఫెషనల్ కోర్సుల్లో ఏదైనా ప్రవేశం ఉందా వంటి పూర్తి వివరాలు అన్నీ ఈ హోంపేజీలో కనిపిస్తాయి.ఈ కౌశలం పోర్టల్‌లో నమోదు చేసుకున్న 24 లక్షల మందిలో... ఆయా ఉద్యోగాలకు అర్హులైన వారి ఇన్‌బాక్స్‌లో ఆ జాబులకు సంబంధించిన ఖాళీల వివరాలు కనిపిస్తాయి. ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్న అభ్యర్థి టాలెంట్ గురించి... ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు తెలిపేలా... ఐటీ శాఖ ఇప్పటికే ఒక పరీక్ష నిర్వహించి, వారికి గ్రేడింగ్‌లు ఇచ్చింది. అలానే వచ్చే 6 నెలల్లో ఏ రంగంలో ఉద్యోగాల కల్పన ఎక్కువగా ఉండనుంది... ఏ కోర్సులు చేయాలి వంటి సమాచారం అంతా ఇన్‌బాక్స్‌లో కనిపిస్తుంది. ఇప్పటికే కౌశలం పోర్టల్‌లో నమోదు చేసుకున్న అభ్యర్థుల సమాచారమంతా ఏపీఐ ద్వారా పెద్దపెద్ద రిక్రూట్‌మెంట్ కంపెనీలకు అందించింది ఐటీ శాఖ.కౌశలం పోర్టల్ డేటా మాన్‌స్టర్ , నౌకరీ వంటి ఏజెన్సీలకు అందుబాటులో ఉంది. రాష్ట్రంలోని అన్ని కళాశాలలనూ కౌశలం పోర్టల్‌తో అనుసంధానించాలని ఐటీ శాఖ ఆలోచిస్తోంది. ఇంజినీరింగ్ 3, 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు.. వారి చదువు పూర్తై బయటకు వెళ్లేలోగా నేర్చుకోవాల్సిన కోర్సులేంటి.. ఆ సంవత్సరంలో ఏఏ రంగాల్లో ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉంటాయన్న సమాచారం విద్యార్థులు, ప్రొఫెసర్లు, కాలేజీ యాజమాన్యాలకు వెళ్తుంది.డిగ్రీ పూర్తిచేసి, నిరుద్యోగులుగా ఉన్న వారిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. టెక్నికల్ స్కిల్స్ లేని వారికి... ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ట్రైనింగ్ ఇవ్వనున్నారు. వచ్చే 4 నెలల్లో ప్రభుత్వం ఈ ప్రక్రియ చేపట్టనుంది. ఈ కౌశలం పోర్టల్‌లో రిజిస్టరైన కంపెనీలు, అగ్రిగేటర్లతో సంక్రాంతి తర్వాత 'ఐటీ జాబ్ ఫెయిర్' నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఇంటర్వ్యూలు నిర్వహించి.. అర్హులకు అక్కడికక్కడే ఆఫర్ లెటర్లు ఇవ్వొచ్చు అంటున్నారు.

# The Modi Doctrine: India's historic shift from restraint to retaliation

Prime Minister Narendra Modi's doctrine will be etched in history as a transformative policy that decisively redefined India's approach to Pakistan's terror-driven provocations. For decades, cross-border terrorism was treated with diplomatic exchanges and measured responses. But under Modi's leadership, India has declared that terror attacks will henceforth be regarded as acts of war-meriting the severest punishment, including cross-border strikes and direct retaliation against both terrorists and their patrons.An in-depth analysis of Modi's speech exhibits that his doctrine is not mere rhetoric-it has been enforced with unmistakable resolve. The obliteration of nine terror camps and the destruction of eleven Pakistani air bases by India stand as irrefutable evidence of this new policy. The message is unequivocal: extremists, whether sheltered by rogue regimes or operating independently, will be treated as state actors, and both will face retribution.Modi has also used this doctrine to convey a broader global message-Pakistan's terror agenda is not just India's problem. The prime minister has highlighted that Islamabad's terror network has targeted Western powers as well. The tragic 9/11 attacks on the United States and the deadly London Tube bombings have direct links to terrorists trained in Pakistan. In Modi's view, the state and terror are intertwined in Pakistan, making the country complicit in its proxies' actions.India's resolute response during Operation Sindoor, a high-stakes military offensive, has further cemented this policy. The doctrine is clear-Pakistan will face identical, severe consequences if it continues to harbour terrorists or allows its territory to serve as a breeding ground for extremism.Modi's doctrine is a multifaceted strategy with significant diplomatic, military, and strategic implications. His speech has been widely recognised as a statement of India's future policy, echoing the American operation that eliminated Osama bin Laden on Pakistani soil and Israel's retaliatory strikes against Hamas following the murder of innocent civilians. rime Minister Modi's stance has thus placed India in the league of proactive, decisive nations that prioritise their security and sovereignty without succumbing to diplomatic dithering or strategic ambiguity.Modi's doctrine on terrorism has redefined India's strategic response to Pakistan's persistent cross-border terror, establishing a historic precedent where acts of terror are equated to acts of war. This transformative policy shift has not only fortified India's defence posture but has also sent an unequivocal global message-India will retaliate decisively against terrorism, even if it means crossing the Line of Control (LoC).The Modi Doctrine will be remembered for ending the decades-old ambiguity over India's response to Pakistan-sponsored terrorism. By categorically treating terror attacks as acts of war, the doctrine authorises the Indian armed forces to launch punitive strikes, including cross-LoC operations, against terror camps and their patrons. This paradigm shift has brought an end to the era of 'restraint' in the face of terror provocations, ushering in a new era of active deterrence.The 2016 surgical strikes following the Uri attack and the 2019 Balakot airstrikes after the Pulwama incident are vivid examples of this proactive policy. These actions shattered the myth that Pakistan's nuclear arsenal would prevent India from striking back. India's response has forced global powers to re-evaluate their approach to state-sponsored terrorism. It has positioned India as a nation unwilling to bow before terror

# Misinformation: The new frontline in geopolitics

As digital content becomes ammunition, the world faces a critical challenge: to restore information. No longer confined to diplomacy or defense strategy, today's power struggles are fought in the realm of perception — through deepfakes and manipulated media.In today's war-torn world, images and videos don't just go viral, they explode. Like digital bombs, they scatter shards of truth, half-truths, and outright falsehoods across borders, screens, and minds. We are living in an age where one deepfake can shatter diplomatic trust, one AI-generated image can incite unrest, and one viral headline can sabotage years of negotiation. When misinformation and fake news enter this roster of weaponry, the tragedy is compounded. What could have been a moment of resilience turns into a spectacle of doubt and chaos.The recent escalations in the Indian subcontinent stand as a burning example of this. As tensions rose, misinformation surged; fabricated visuals, misattributed videos, and misleading narratives flooded social media. But what stood out was the Indian government's prompt and proactive response: deploying fact-check units, engaging official handles, and taking down false content in real-time. It wasn't just governance; it was communication warfare.Strategic communication in today's geopolitical space has become a battlefield of contending ideas, contrasting perceptions, diverse strategies and complex narratives.In 2025, the framework of the geopolitical landscape has been affected by the geostrategic communication architecture. The entire ecosystem has become a "Bitter Platform of pulls and pressure" a "Tug of War" and "Slanging Match" being played out on different media formats by stakeholders whose image is at stake. The moot question is whether geostrategic communication requires overriding restraints to focus on limits of misuse of content through deepfakes, AI-generated images, falsehood promotion and trigger-generated perception and response.Recent events have shown that the geopolitical space is on a "24x7 Communication Alert". The buzz thereby generated has influenced the contours of the core diplomatic interface and messaging structure. It has also sent warning signals that wrap around "Communication Disorder", misinformation and hyped ecosystem content. The entire communication operation is not a messaging tool, rather it is being positioned as a strategic weapon to misguide and negatively align thereby disturbing the "Information Equilibrium and Discourse".In the good old days, geopolitics was dominated by conventional tools and channels of dissemination, bilateral interface and personal diplomacy interference to counter negative narratives, perceptions and sentiments. Today, the conventional wisdom has been overtaken by "Communication Strikes" which thrive on utilising the space to destabilise, manipulate and churn unwanted crises, narratives and unending falsehoods in an era of instant communication. Policymakers and strategists grapple with the matrix of complex "Communication Intersectio ns" where ground rules are not constant and thrive on fakery and "Communication Escalation" points. Any crisis that impacts geopolitics today thrives on communication disorder, imbalance and asymmetry.The lack of understanding to dissect the negative content amongst the audiences leads to being prey to biased hostile reporting. This has been one of the biggest obstacles to transparency in communicating the right message through the appropriate medium.Fact-checking units have become the new normal of the global order. Image depiction and messaging consistency within the diplomatic landscape have suffered pitfalls due to a lack of reciprocity in outlining events, issues and themes.The Indian subcontinent witnessed this first-hand. As tension escalated, certain media outlets and social platforms were flooded with images and videos purportedly from conflict zones. Many of these were from unrelated incidents or were digitally manipulated to incite public panic. However, Indian authorities acted swiftly: real-time fact-checking, dissemination of verified updates, and coordinated efforts with social media platforms helped curb the impact. The government of India's Fact Check Unit PIB, under the aegis of the I&B Ministry, played a critical role in stalling the flow of disinformation that flooded the social media space in the recent events of neighbourhood tension.The result? Temporary restoration of the information order in a region otherwise on the brink of digital chaos. The need for a new global information order is acute and arises on account of the gaps and fissures that appear in the messaging and perception terrain.Due to the deep impact of social media, every medium and tool within the geostrategic space is suffering from "Asymmetrical Dynamics". Dynamics related to information overload, overhype infodemics, lack of credibility and the growing role and interplay of non-state elements in the ecosystem.The need today is to use communication not as an adjunct to a strategy and policy, but rather utilise the platform to build trust, confidence, self-belief and transparency and "Positioning Communication Perspective". The problem is that the institutional structures that govern the ecosystem thrive on the "Imbalances Related to Resources, Reach, Accountability and Non-Regulation" of the mediums. It is no rocket science when one notices the biased projection of the Western media on issues that create ripples in the image, perception and narratives. These structures do not facilitate a fair discourse of narratives rather they suffer from communication distortion due to their mantra of knee-jerk communication.Globally, geostrategic practitioners have suffered the menace of fact-check-




ing, to ensure fairness and ethics in information management. This unwanted phenomenon has also thrived due to the lack of "Media literacy" and awareness amongst people, and the inability to critically understand and evaluate content.This phenomenon is one of the biggest push factors ailing the current global information order and has led to distortion and lack of understanding of key issues dominating the media space.In the current global order, geostrategic considerations are certainly playing out in the public domain, rather than in hush-hush corridors of power. Policymakers face the challenge of gestures, curated visuals, amplified images, and digital tools. Invasion that erases trust, cohesion and transparency in the information ecosystem.Geostrategy, today requires a holistic narrative-building exercise wherein traditional and new media formats weave together a predictable and comprehensive narrative. It is a critical factor that must be to weave and check the role and responsibility of AI.Technology-driven communication, that does not obliterate transparency and ethics in the domain of strategic messaging. Global consensuses should not fall prey to the wonder tools and algorithms of AI as it would expose the inbuilt fragility of communication through modern tools techniques and content.What the world needs now is a globally accepted fact-checking protocol; a cooperative network of governments, tech platforms, and neutral watchdogs committed to immediate and effective debunking of misinformation.It must be matched with international investments in media literacy initiatives and cross-border transparency frameworks. In these volatile times, when geopolitics is dictated by optics and perception, the cost of unchecked misinformation is far too high. Strategic communication must be wielded not as a megaphone for chaos, but as a lighthouse of clarity and trust because the war for truth is no less important than the war for peace.

# Chip of the old Bhutto bloc

Bilawal Bhutto's threats only reminded of the long, troubling tradition of populist grandstanding that has defined the Bhutto dynasty — rhetoric rich in symbolism, yet often dangerously devoid of responsibility and realismThe chip-of-the-old-block was visible when Bilawal Bhutto thundered theatrically in Urdu (a language that he speaks with a heavy foreign accent and multiple gaffes), "Ya is dariya say hamara paani Sindh mein bahega, Ya Unka Khoon bahega" (Either our water will flow in Indus River, or the blood of Indians).Chancing on the recent Indo–Pak tensions to flex his so-far-invisible muscles with wind-swept hair and dramatic flailing of arms on the pulpit à la maternal granddad, Zulfiqar Ali Bhutto, Bilawal elicited the usual remarks of overacting, unconvincing, and amateurishness, that have been slapped on the Chairman of Pakistan People's Party for long.The graduate of History and Politics from Christ Church College, Oxford, decided to pepper his speech with some flourish contextualising symbolism (insisting that his presence near Sukkur, next to the subcontinent's civilisational land of Mohenjo Daro to claim Indus water) to charm the moment with his showboating, only to look and sound even more comical. To be fair, the Bhuttos have not had it easy in the so-called 'land of the pure' i.e., Pakistan. In a country predominantly dominated by Military men of official or unofficial hues — the Bhuttos have a decidedly non-militaristic background.In a country where the governance narrative is dominated by the Punjabi–Pathan pedigree, Bhuttos are Sindhis to boot. In a country that is increasingly given to puritanical and exclusivist strains of sectarian considerations, the Bhuttos are from the minority Shia stock as opposed to the bitterly opposed Sunni majority.In a country that has insisted on nativism (remember, Jinnah had to shed his pin-striped suits and cigars for sherwani and Karakul hat), the Bhuttos have always looked entitled, Westernised and 'imported'. This backdrop has left the generation of Bhuttos to pretend what they are not i.e., dyed-in-the-wool, nativist Pakistanis! It has always required the Bhuttos to manipulate, navigate and pretend to overcome the obvious 'shortcomings' that beset their personal/familial identity. Therefore, they attempt to look even more martial than the folks from their Pakistani Military, they try to out-swagger the Punjabi–Pathans, they downplay their Shiite underpinning to remain ingratiated with the masses and because of so much unnaturalness that accrues to a dynast rather than a full-time politician, the enactment of playing sons/daughters-of-the-soil often falls flat.While Pakistan's shame of 1971 defeat is shouldered by the likes of General Yahya Khan, General A.K. 'Tiger' Niazi, General Tikka Khan etc., the principal villain of the piece i.e., Zulfiqar Ali Bhutto and his Machiavellian role in the lead-up to Pakistan's defeat remains little known. Even in 1965 Bhutto's nudging hand was unmistakable in supporting the ill-fated Operation Gibraltar. His patent bravado saw him burnish his 'muscular' credentials with outlandish statements like, "Pakistan will fight, fight for a thousand years. If India builds the (atom) bomb, Pakistan will eat grass or leaves, even go hungry, but we will get one of our own...." Bombastic statements and grandstanding were elevated to a fine art.To make matters worse, immediately after 1971, Zulfiqar successfully ousted the defamed Pakistani Military top brass and merrily ensconced himself — defying all logic of proportional blame.Almost immediately and counter-intuitively, Zulfiqar Ali Bhutto started his shenanigans by meddling with democratic imperatives in Balochistan, interfering in Afghanistan, and ushering in religious extremism by introducing retrograde Anti-Ahmediya legislations, prioritising the 'bomb' etc, everything that drains and ails the socio-economic condition of Pakistan today, through sheer dint of populist rhetoric and unnecessary drama.He was finally consumed by a true bigot — a product of his school of pandering to fundamentalism i.e., Zia-ul-Haq. Vain and megalomaniac Zulfiqar was no democrat as popularly postured and goes down in history as a

# From sinclair to supply chains: The jungle is still with us

From factory floors to psychological anxieties to geopolitical chaos, "the jungle" remains a powerful symbol for disorder and injustice. Now when populist politics and protectionist policies rattle a fragile global order, that metaphor feels more urgent than everWhen Upton Sinclair published The Jungle in 1906, he wasn't just exposing the gruesome conditions of Chicago slaughterhouses. His goal was far more ambitious: to hold up a mirror to a system where working class immigrants were chewed up by industrial capitalism and discarded without consequence.In Sinclair's world, the factory floor was a battlefield, and the enemy wasn't just spoiled meat, it was a society that let exploitation flourish unchecked. The "jungle" he described wasn't just physical filth; it was moral and systemic rot. It was chaos disguised as progress. Sinclair believed in the power of literature to inspire reform. And it worked — sort of. Outrage over the novel led to sweeping reforms in food safety, but less attention was paid to the human cost Sinclair was trying to highlight. "I aimed at the public's heart," he famously said, "and by accident I hit it in the stomach." Still, The Jungle succeeded in embedding its metaphor deeply into the American psyche.



**A New Kind of Jungle**

Fast forward to the early 2000s. On television, a new jungle appears, this time in the form of a catchy, ironic song. Randy Newman's "It's a Jungle Out There," the theme for the detective show Monk, reframes the jungle as something psychological. The main character, Adrian Monk, isn't fighting corrupt bosses or oppressive systems. He's battling a world filled with germs, lies, and sensory overload.This evolution of the metaphor is telling.Over the decades, the jungle shifted from a collective, societal concern to an individual, psychological one. In the early 20th century, the jungle was a cry for labour reform.By the early 21st, it had become a symbol of the unpredictability and anxiety of modern life. The metaphor lost none of its power — but it changed direction. Instead of organising strikes, people organised their thoughts. Instead of challenging industrial titans, they challenged their inner demons.

**The Jungle Reawakens**

And then came Donald Trump. With Trump's rise to power, particularly his approach to trade and foreign policy, the jungle metaphor clawed its way back to the surface of political discourse. His doctrine of "reciprocal tariffs" was pitched as a fairer approach to trade. In practice, it turned global commerce into a chaotic, unpredictable game.Allies became adversaries. Long-standing norms were tossed out. And instead of careful deliberation, trade policy was sometimes announced via tweet. Businesses, Governments, and markets struggled to keep up. One week, a country might be a trade partner; the next, it could face penalties. This wasn't strategy as much as survival. Just like Sinclair's characters, modern players in this new jungle had to navigate an environment where the rules could change without warning. Once again, the most vulnerable bore the brunt. Small businesses couldn't hedge risks like multinational corporations. Developing countries had little recourse when hit with tariffs. Working class families paid more for goods as supply chains buckled. The jungle had returned, red in tooth and tweet.

**A Global System Under Strain**

But here's the twist: today's jungle is not confined to a single country. We live in an interdependent, globalised world — one shaped as much by the legacy of communism as by the triumphs of capitalism. The Cold War may have ended, but its economic aftershocks continue to ripple through international relations. Our current global system wasn't built by one ideology. It was cobbled together by generations of leaders, economists, and institutions from across the ideological spectrum. Free trade agreements, international courts, multinational cooperation — all these evolved not just to promote prosperity but to prevent the kind of chaos that destroyed economies and started wars. To unwind this system is no small feat. And voters around the world are beginning to push back against leaders who promise to tear it all down.

**Democracy Strikes Back**

In Canada, the Liberal Party led by Mark Carney recently won re-election, staving off a challenge from the Conservative Party.The results were seen as a clear rebuke of Trump-style rhetoric. Carney's platform emphasised international cooperation and climate leadership — not walls, tariffs, or isolation. In Australia, Anthony Albanese's centre-left Labour Party pulled off a significant victory. Despite months of grim polling, Labour secured a second consecutive term — a feat not accomplished in over two decades. Voters expressed concern that Peter Dutton, leader of the conservative Liberal Party, would replicate Trumpian tactics if elected. The result? A resounding no to polarisation and chaos. In Europe, Germany's Government took a bold step by officially designating the far-right Alternative für Deutschland (AfD) party as a right-wing extremist group.In the words of the domestic intelligence agency, the party's "ethnicity-and ancestry-based understanding" was "incompatible with the free democratic order." In a region still scarred by the consequences of extremism, the warning was stark. All of this underscores a global shift. People are weary of the jungle. They want rules, predictability, fairness. They want a system that works or at least tries to.

**Lessons from the Past**


Upton Sinclair understood the power of systems. He knew that individuals could struggle all they wanted, but unless the system changed, their suffering would continue.That's why The Jungle wasn't just about rotten meat; it was about a rotten order. Today, the metaphor still works because the risks are the same. When leadership becomes impulsive, when rules are abandoned for the sake of bravado, the ones who suffer are always the ones with the least power. The jungle, then and now, thrives on chaos. And chaos, as history teaches us, rarely leads to justice or prosperity.

**Cutting a Path Forward**

So where do we go from here? Recognising the jungle for what it is — a metaphor for broken systems, is the first step. Reform, transparency, and global cooperation aren't just lofty ideals; they're tools to carve paths through the undergrowth of uncertainty. Maybe Monk was right: it is a jungle out there. But unlike Monk, who could afford to retreat into his fears, we don't have that luxury.Climate change, economic inequality, and geopolitical instability demand engagement, not withdrawal. It's not too late for political leaders, Trump included, to reconsider the narratives they're pushing. Trade policy isn't a reality show. Governance isn't a branding exercise.If we want to avoid sliding deeper into dysfunction, the time to act is now. History doesn't repeat itself, but it often rhymes. And right now, the echoes of The Jungle are growing louder. Let's listen, before the noise becomes deafening.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# కోమాలో స్టార్ క్రికెటర్ - పరిస్థితి విషమం..!



ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డామియన్ మార్టిన్ తీవ్ర అస్వస్థతతో బ్రిస్బేన్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆస్ట్రేలియా మీడియా బుధవారం పేర్కొంది. 54 ఏళ్ల ఈ మాజీ కుడిచేతి వాటం బ్యాటర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది.నైన్ న్యూస్‌పేపర్స్ నివేదికల ప్రకారం, మార్టిన్‌కు మెనింజైటిస్ సోకిందని, ప్రస్తుతం ఆయన కోమాలోకి వెళ్లిపోయారని, ప్రాణాపాయ స్థితిలో పోరాడుతున్నారని తెలుస్తోంది. అతని మాజీ టెస్ట్ సహచరుడు డారెన్ లేమాన్ సామాజిక మాధ్యమాలలో ఇలా వ్రాశారు: “డామియన్ మార్టిన్ కోసం చాలా ప్రేమ, ప్రార్థనలు. దృఢంగా ఉండు, పోరాడు లెజెండ్. కుటుంబానికి నా ప్రేమ.”మార్టిన్ సన్నిహితుడు, ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ న్యూస్ కార్ప్‌తో మాట్లాడుతూ, “అతను ఉత్తమ చికిత్స పొందుతున్నాడు. మార్టిన్ భాగస్వామి అమండా, కుటుంబ సభ్యులు చాలా మంది ప్రార్థనలు, శుభాకాంక్షలు పంపుతున్నారని తెలుసు” అని పేర్కొన్నారు. క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ టాడ్ గ్రీన్‌బర్గ్ కూడా మార్టిన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.“డామియన్ అనారోగ్యం గురించి వినడం బాధగా ఉంది. ఈ కష్టకాలంలో, క్రికెట్ ఆస్ట్రేలియాలోని ప్రతి ఒక్కరూ, విస్తృత క్రికెట్ కమ్యూనిటీ నుంచి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు” అని గ్రీన్‌బర్గ్ తెలిపారు. డార్విన్‌లో పుట్టిన మార్టిన్, ఆస్ట్రేలియా తరపున 67 టెస్టులు ఆడి, సగటున 46.37 పరుగులు చేశారు. అప్రయత్నమైన స్ట్రోక్ ప్లే అతని బలం.21 ఏళ్ల వయసులో 1992-93లో వెస్టిండీస్‌తో జరిగిన స్వదేశీ సిరీస్‌లో డీన్ జోన్స్ స్థానంలో మార్టిన్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. 23 ఏళ్లకు వెస్టర్న్ ఆస్ట్రేలియాకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించారు. అతని 13 టెస్ట్ సెంచరీలలో 2005లో న్యూజిలాండ్‌పై సాధించిన 165 పరుగులు అత్యధికం. మార్టిన్ 2006-07 యాషెస్ సిరీస్‌లో అడిలైడ్ ఓవల్‌లో తన చివరి టెస్ట్ ఆడి, అనంతరం కామెంటరీ రంగంలోకి మారారు.మార్టిన్ 40.8 సగటుతో 208 వన్డే ఇంటర్నేషనల్స్ ఆడాడు. ఆస్ట్రేలియా 1999, 2003 ప్రపంచకప్‌లు గెలిచిన జట్టులో అతను బలమైన సభ్యుడు. 2003 ఫైనల్‌లో భారత్‌పై విరిగిన వేలితో అజేయంగా 88 పరుగులు చేశాడు. అంతేకాకుండా, 2006 ఛాంపియన్స్ ట్రోఫీ విజేత జట్టులో కూడా మార్టిన్ కీలక సభ్యుడిగా ఉన్నాడు.

# మళ్లీ టాప్ లేపిన విరాట్ కోహ్లీ!




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి టాప్ లేపాడు. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నా.. అతని క్రేజ్ ఇసుమంత కూడా తగ్గలేదు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది అత్యధికంగా వెతికిన భారత ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో నిలిచాడు.ముఖ్యంగా క్రీడా విభాగంలో ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా సెర్చ్ చేసిన టాప్ ఆటగాళ్ల జాబితాలో ఒకడిగా నిలిచిన కోహ్లీ.. గ్లోబల్ ఐకాన్‌గా తన బ్రాండ్ విలువను మరోసారి చాటుకున్నాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌కు దూరమైన కోహ్లీ.. ఎక్కువ కాలం ఇంటికే పరిమితమయ్యాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మెరుగైన ప్రదర్శన చేసిన కోహ్లీ.. ఆస్ట్రేలియా పర్యటనలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటయ్యాడు. తన 18 ఏళ్ల కెరీర్‌లో తొలిసారి వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అవ్వడం అదే తొలిసారి కావడంతో ట్రెండింగ్‌లో నిలిచాడు.మూడో వన్డేలో హాఫ్ సెంచరీతో సత్తా చాటిన కోహ్లీ.. సౌతాఫ్రికాతో సొంతగడ్డపై జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో వరుసగా రెండు సెంచరీలు చేయడంతో పాటు ఒక హాఫ్ సెంచరీ బాదాడు. ఆ తర్వాత విజయ్ హజారే ట్రోఫీలోనూ సెంచరీ, హాఫ్ సెంచరీతో రాణించి వార్తల్లో నిలిచాడు.ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కూడా కైవసం చేసుకున్నాడు. దాంతో నెటిజన్లు కోహ్లీ గురించి విపరీతంగా శోధించారు. సోషల్ మీడియా ఫాలోయింగ్‌లోనూ, గూగుల్ సెర్చ్‌లలోనూ కోహ్లీకి ఉన్న తిరుగులేని ఆధిక్యం అతన్ని మరోసారి ‘రారాజు’గా నిలబెట్టింది.

ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా గూగుల్ చేసిన వ్యక్తులు
డొనాల్డ్ ట్రంప్, టేలర్ స్విఫ్ట్, డ్రేక్, ఎలాన్ మస్క్, క్రిస్టియానో రొనాల్డో, విరాట్ కోహ్లీ, వైభవ్ సూర్యవంశీ, ప్రియాంశ్ ఆర్య
జెమిమా రోడ్రిగ్స్, అభిషేక్ శర్మ

# డెబ్యూ ప్రాజెక్టుతో రిస్క్ చేస్తున్న హీరోయిన్



బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్, మిలాప్ జవేరి కలయికలో ఓ యాక్షన్ పాక్డ్ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే వీరిద్దరి ట్రాక్ రికార్డు గత కొన్ని సినిమాలుగా ఏమంత బాలేదు. బాఘీ4, బడే మియా చోటే మియా, గణపత్ లాంటి సినిమాలు ఫ్లాపైన తర్వాత టైగర్ ష్రాఫ్ మార్కెట్ బాగా డల్ అయింది. అందుకే ఈ సినిమాతో అయినా టైగర్ ష్రాఫ్ కెరీర్ లో కంబ్యాక్ ఇస్తారా లేదా అని అందరూ అనుమానపడుతున్నారు.ఇక మిలాప్ జవేరి కూడా ఈ మధ్య ఫ్లాపుల్లోనే ఉన్నారు. మస్తీ4 సినిమా ఫ్లాప్ గా నిలవగా, ఏక్ దీవానే కీ దీవానియత్ సినిమాతో ఓ మోస్తరు సక్సెస్ దక్కినప్పటికీ, సినిమాను చూసిన చాలా మంది ఆడియన్స్ దాన్ని క్రింజ్ అంటూ ట్రోల్ చేశారు. అలాంటి వారిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టు ఇప్పుడు బాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది.ఇదిలా ఉంటే ఇలాంటి సినిమాతో ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి బాలీవుడ్ లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనున్నారు. కృతి ఇప్పటికే తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాలు చేయగా, ఇప్పుడు బాలీవుడ్ లోకి వెళ్తున్నారు. గతంలో కృతి హృతిక్ రోషన్ సూపర్30 లో నటించినప్పటికీ అందులో కృతి లీడ్ రోల్ చేయలేదు. అందుకే కృతి ఈ సినిమాతోనే బాలీవుడ్ డెబ్యూ చేయనుందని అందరూ భావిస్తున్నారు.అయితే ఈ విషయంలో కృతి డెసిషన్ కరెక్ట్ కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. టైగర్ ష్రాఫ్, మిలాప్ జవేరి కలిసి తీస్తున్న సినిమా ద్వారా కృతి డెబ్యూ జరిగితే అది తన ఫ్యూచర్ ఛాన్సులకు హాని కలిగిస్తుందని అనుకుంటున్నారు. పైగా ఇప్పటివరకు టైగర్ ష్రాఫ్ తో కలిసి డెబ్యూ చేసిన హీరోయిన్ల ట్రాక్ రికార్డు చూసుకుంటే, కృతి రిస్క్ తీసుకుంటున్నట్టే అనిపిస్తోంది.ఓ వైపు టైగర్ ష్రాఫ్, మరోవైపు మిలాప్ జవేరి ఇద్దరూ గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న టైమ్ లో, కృతి ఈ మూవీతో కాకుండా కాస్త వెయిట్ చేసి ఏదైనా మంచి సినిమాతో డెబ్యూ జరిగితే బావుండేదని అందరూ అభిప్రాయపడుతున్నారు. కానీ కొందరు మాత్రం కృతినే టైగర్ ష్రాఫ్ యొక్క ఫ్లాప్స్ స్ట్రీక్ కు ఫుల్ స్టాప్ పెట్టి, అతనికి లక్కీ హీరోయిన్ గా మారుతుందేమో అని ఆశ పడుతున్నారు.

# యష్‌కి తోడుగా గన్ పట్టిన లేడీ సూపర్ స్టార్



‘కేజీఎఫ్ 2’ తర్వాత రాకింగ్ స్టార్ యష్ నుంచి వస్తున్న సినిమా కోసం ఫ్యాన్స్ ఏ స్థాయిలో ఎదురుచూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ‘టాక్సిక్’ అనౌన్స్ మెంట్ తోనే అంచనాలు పెంచేసిన యష్, ఇప్పుడు క్యాస్టింగ్ విషయంలో ఒక్కొక్క అస్త్రాన్ని బయటకు తీస్తూ హీట్ పెంచుతున్నాడు. లేటెస్ట్ గా ఈ సినిమా నుంచి వచ్చిన ఒక క్రేజీ అప్డేట్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయనతార ఒక కీలక పాత్రలో నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఆమె పాత్ర పేరు ‘గంగ’ అని రివీల్ చేస్తూ, ఒక పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను వదిలారు. ఫస్ట్ లుక్ లోనే నయనతార విశ్వరూపం కనిపిస్తోంది. ఆమె లుక్ చూస్తుంటే సినిమాలో ఇది ఒక మామూలు పాత్ర కాదని స్పష్టంగా అర్థమవుతోంది.పోస్టర్ లో నయన్ గెటప్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. బ్లాక్ కలర్ మోడ్రన్ డ్రెస్, చేతిలో ఒక పెద్ద గన్ పట్టుకుని ఆమె నడిచి వస్తున్న తీరు హై లెవెల్ లో ఉంది. చుట్టూ సూట్లు వేసుకున్న గార్డ్స్, ఒక రాయల్ ప్యాలెస్ లాంటి బ్యాక్ డ్రాప్ చూస్తుంటే.. ఆమె ఇందులో ఒక లేడీ డాన్ లాగానో లేదా ఒక పవర్ ఫుల్ లీడర్ లాగానో కనిపించబోతోందని ఊహించవచ్చు. ఆమె పాత్రలో నెగటివ్ షేడ్స్ కూడా ఉండొచ్చని అనిపిస్తోంది.రాకింగ్ స్టార్ యష్, లేడీ సూపర్ స్టార్ నయనతార.. ఈ ఇద్దరూ ఒకే ఫ్రేమ్ లో ఉంటే స్క్రీన్ బ్లాస్ట్ అవ్వడం ఖాయం. గీతు మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను “పెద్దల కోసం ఒక అద్భుత కథ” అనే ట్యాగ్ లైన్ తో ప్రమోట్ చేస్తున్నారు. అంటే ఇది రెగ్యులర్ మాస్ మసాలా సినిమా కాదని, కంటెంట్ చాలా వైల్డ్ గా, కొత్తగా ఉండబోతోందని అర్థమవుతోంది.?కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. నయనతార ఎంట్రీతో సినిమా స్పాన్ పాన్ ఇండియా లెవెల్ లో మరింత పెరిగింది. యష్ కి ధీటుగా నిలబడే క్యారెక్టర్ కాబట్టే నయన్ ఒప్పుకుని ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఈ పోస్టర్ తో సినిమా విజువల్స్, కాస్ట్యూమ్స్ ఏ రేంజ్ లో ఉంటాయో ఒక శాంపిల్ చూపించేశారు. ?మొత్తానికి ‘గంగ’ రాకతో ‘టాక్సిక్’ మీద అంచనాలు డబుల్ అయ్యాయి. ఈ సినిమాను 2026 మార్చి 19న గ్రాండ్ గా థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు. విడుదల తేదీకి ఇంకా టైమ్ ఉన్నప్పటికీ, ఇలాంటి సాలిడ్ అప్డేట్స్ ఇస్తూ ఇప్పుడే బాక్సాఫీస్ వార్ కి గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. ఇక యష్, నయన్ కాంబో బిగ్ స్క్రీన్ మీద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

# స్వాతిరెడ్డికి పెద్ద ఛాన్సే ఇది!



బెంగుళూరు బ్యూటీ రెబా మోనికా జాన్ ‘స్వాతి రెడ్డి’ పాటతో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. ఒక్క పాటతో కుర్రాళ్లనందర్నీ ఓ రేంజ్ లో ఊపేసింది. డీజే బ్యాండ్ లోనూ స్వాతిరెడ్డి ఓ బ్రాండ్ గా మారిపోయింది. అందం, అభినయం రెబాకు అదనంగా కలిసొచ్చిన అంశాలు. దీంతో రెబా గురించి సెర్చింగ్ కూడా ఇంటర్నెట్ లో పెరిగింది. కానీ ఆ క్రేజ్ తో టాలీవుడ్ లో కొత్త అవకాశాలైతే అందుకోవడంలో వెనుకబడే ఉంది. రెబా టాలీవుడ్ జర్నీ మూడేళ్ల క్రితమే మొదలైంది. ‘బూ’ అనే చిత్రంతో లాంచ్ అయింది. కానీ ఆ సినిమా వైఫల్యంతో వెలుగులోకి రాలేదు.‘సామజవరగమన’తో పేరు దక్కించుకుంది. ఆ సినిమా ఇంకా పెద్ద సక్సెస్ అవ్వాలి. కానీ అందరికీ కనెక్ట్ అవ్వలేదు. ఆ తర్వాత ‘మ్యాడ్ స్క్వేర్’ లో స్పెషల్ సాంగ్, సింగిల్ చిత్రంలో గెస్ట్ అపిరియన్స్ తో మెప్పించింది. ఈ రెండు సిని మాల తర్వాత తెలుగులో అవకాశాలే అందుకోలేదు. తమిళ, మలయాళంలో కూడా సినిమాలు చేసింది. కానీ అవేవి రెబాకు అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ కోలీవుడ్ లో మాత్రం దళపతి విజయ్ కథనాయకుడిగా నటిస్తోన్న ‘జన నాయగన్’ లో మాత్రం ఓ కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో హీరోయిన్ గా పూజాహెగ్డే నటించినా? రెబా కూడా కీలక పాత్ర కావడంతో ఆసక్తికరంగా మారింది.రెబా మోనికాజాన్ కెరీర్ లో బిగ్ ఛాన్స్ ఏదైనా ఉంది? అంటే అది ‘జన నాయగన్’ చిత్రంగానే చెప్పాలి. భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు అంతకంతకు పెంచేసాయి. ఓ వైపు తెలుగు సినిమా ‘భగవంత్ కేసరి’కి రీమేక్ అనే ప్రచారం జరుగుతోంది. కానీ మేకర్స్ మాత్రం ధృవీకరించలేదు. దీంతో ఇదో సస్పెన్స్ గా మారింది. రీమేకా? లేక పొలిటిక్ బ్యాక్ డ్రాప్లో విజయ్ రాజకీయ జీవితాన్ని భవిష్యత్ లో పెట్టుకుని తెరకెక్కిస్తున్నారా? ఇలా చాలా సందేహాలే ఉన్నాయి.వీటన్నింటికి తెర పడాలంటే రిలీజ్ వరకూ ఆగాల్సిందే. అంత వరకూ మేకర్స్ రివీల్ చేసే అవకాశం లేదు. అందుకు ఛాన్స్ ఉంటే దర్శకుడు హెచ్ . వినోధ్ ఇప్పటికే చెప్పేసేవాడు. ఈ విషయంలో తొలి నుంచి సస్పెన్స్ క్యూరియాసిటీ మెయింటెన్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. నటుడిగా విజయ్ చివరి చిత్రం కావడంతో? ఫ్యాన్స్ భారీ ఎత్తున హడావుడి చేస్తున్నారు. మరి ఈ సినిమా రెబా మోనికా జాన్ కెరీర్ కు ఎంత వరకూ కలిసొస్తుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM